



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక





సంపుటి: 4 సంచిక: 133, పేజీలు - 08
శుక్రవారం, సెప్టెంబర్ 13, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## - రేవంత్ అనుకున్న వారికే పదవులు ఇవ్వగలరా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధాన లక్ష్యం కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవడం. ఇందు కోసం ఆయన చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోంది. పాలన గాడిలో పెట్టుకుంటున్నారు. ఈ సమయంలో కీలకమైన హోం, విద్య వంటి శాఖలకు పూర్తి స్థాయి మంత్రులు లేరు. విధేయులకు ఆ పదవులు కట్టబెట్టి మరింత దూకుడుగా వెళ్లాలని రేవంత్ అనుకుంటున్నారు. కానీ సీనియర్లు రకరకాల కాంబినేషన్లతో తెర ముందుకు వస్తూండటంతో హైకమాండ్ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది.

### - కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీ

తెలంగాణ కేబినెట్‌లో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఆశావహులు ఉత్సాహంగా పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయడానికి చూపించడానికి ఖాళీగా ఉంచారు. అందరికీ టార్గెట్లు పెట్టి ఎన్నికల్లో పని చేయించుకున్నారు. వారంతా ఇప్పుడు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆరు స్థానాల్లో భర్తీ చేస్తే ఇక పదువులు రావని అసంతృప్తి చెందే వారు ఉంటారు. అందుకే ఒకటి, రెండు ఖాళీగా ఉంచి కనీసం నాలుగు మంత్రి పదవుల్నైనా భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. ఇదే టార్గెట్ తో ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

### రేసులో పలువురు సీనియర్లు

క్యాబినెట్ విస్తరణలో తమకు చోటు

7లో..

# అవసరమైతే రాజీనామాకు సిద్ధం

- కొనసాగుతున్న కోల్ కతా హత్యాచార ఘటన ప్రకంపనలు
- వైద్యులు సమ్మె విడనాడాలన్న సీఎం మమతా బెనర్జీ
- హత్యాచార కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని వెల్లడి



**కోల్‌కతా (ప్రశ్న న్యూస్)** కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్య కేసులో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లకు, మమతా బెనర్జీ ప్రభుత్వానికి మధ్య ప్రతిష్టంభన నెలకొంది. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగారు. సమ్మె విరమించాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ మంత్ గురువారం ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లను అనధికారిక చర్చలకు ఆహ్వానించారు. బెంగాల్ ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా పరిష్కారం దొరుకుతుందని అశిస్తున్నానని మమతా బెనర్జీ అన్నారు. వైద్యులను తిరిగి విధుల్లోకి తీసుకురాలేకపోయినందుకు వారికి క్షమాపణలు చెబుతున్నానని ఆమె అన్నారు. అయితే మమతా బెనర్జీ రెండు గంటల 10 నిమిషాలు వేచి ఉన్నప్పటికీ, వైద్యులు చర్చలకు సిద్ధంగా లేకపోవడంతో, మమతా బెనర్జీ సంచలన ప్రకటన చేశారు. ప్రజలకు క్షమాపణలు చెప్పి తిరిగి విధుల్లో చేరాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు. తాను న్యాయం చేసేందుకు రాలేదన్నారు. వారికి కుర్చీ కావాలి. ప్రజల కోసం రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ముఖ్యమంత్రి పదవి వద్దు. దోషులను విచారించాలని కోరుతున్నాను. సామాన్యులకు న్యాయం జరగాలి. అంటూ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భావోద్వేగానికి లోనయ్యారు. బెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో క్షమాపణలు చెబుతున్నానని పశ్చిమ బెంగాల్ సీఎం అన్నారు.

30 మంది జూనియర్ వైద్యుల ప్రతినిధి బృందం నబన్‌కు చేరుకుంది. అయితే నిరసన తెలిపిన వైద్యుల సంభాషణలను ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అయితే

7లో..

# జాతీయ విపత్తుగా ప్రకటించండి

## - కేంద్ర బృందంతో భేటీలో సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో గురువారం భేటీ అయ్యారు. గత రెండ్రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించింది. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. ఎంత నష్టం వచ్చిందనే దానిపై చేపడుతోన్న ఎన్యూమరేషన్‌పై సీఎంకు వివరణ ఇచ్చారు. కాగా, వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇటీవల నివేదిక ఇచ్చింది.

7లో..

# హీటెక్కిన గ్రేటర్ పాలిటిక్స్

## - అరికెపూడి గాంధీ వర్సెస్ కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రాజకీయాలు మరోసారి కాకమీద ఉన్నాయి. దీనిపై ప్రెస్‌మీట్ పెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్‌పైన, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై తీవ్ర విమర్శలు చేశారు. సిగ్గు ఉంటే పార్టీ మారిన స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలని అన్నారు. లేకుంటే వారందరికీ చీర గాజులు పంపిస్తానంటూ అన్నారు. వాటిని వేసుకొని తిరగాలని సూచించారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీపై కూడా కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని సవాల్ చేశారు. లేకుంటే తానే గాంధీ ఇంటికి వెళ్లి గులాబీ జెండా ఆయన ఇంటిపై ఎగరేసి వస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెడతానంటూ సవాల్ చేశారు. ఈ సవాల్ నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఆయన్ని ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఆయన ఇంటి చుట్టూ పోలీసులు మోహరించారు. ఆతన ఇంటి నుంచి వెళ్లి గాంధీ ఇంటి వద్ద హడావిడి చేస్తే సమస్యలు ఎదురవుతాయని భావించిన పోలీసులు ఆయన్ని బయటకు రాకుండా

7లో..

# రాహుల్ వ్యాఖ్యలకు ఉగ్రవాదుల మద్దతా?

## - బండి సంజయ్ సంచలనం

7లో..



# వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి కన్నుమూత

## - చికిత్స పొందుతూ ఆస్పత్రిలో తుదిశ్వాస



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూశారు. ఆయన వయసు ప్రస్తుతం 72 ఏళ్లు. కొన్ని రోజులుగా ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఆగస్టు 19న ఆయన ఎయిమ్స్‌లో చేరగా గురువారం ఆయన కన్నుమూశారు. ఆయన ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లుగా తెలిసింది. సీతారాం ఏచూరీ దేశంలోని ప్రముఖ రాజకీయ నేతల్లో ఒకరిగా ఉన్నారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా ఏచూరి సీతారాంకు మంచి పేరుంది. సీతారాం ఏచూరి పూర్తి పేరు ఏచూరి సీతారామారావు. ఈయన స్వస్థలం కాకినాడ. 1952 ఆగస్టు 12న ఏచూరి జన్మిచారు. మద్రాసులో స్థిరపడ్డ తెలుగు కుటుంబంలో ఏచూరి జన్మించారు. తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజి, తల్లి ఏచూరి కల్పకం. ఏచూరి సీతారాం చదువు మొత్తం ఢిల్లీలోనే సాగగా ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు. అప్పట్లో సీబీఎస్ఈ పరీక్షలో నేషనల్ లెవల్‌లో ఈయన మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కాలేజీలో బీఏ (ఆనర్స్) ఎకనామిక్స్, ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో డిగ్రీ పొందారు.

### - అంచెలంచెలుగా ఎదిగిన ఏచూరి

సీతారాం రాజకీయ ప్రస్థానం 1974లో ప్రారంభం అయింది. అప్పట్లో ఎస్ఎఫ్ఐ మెంబర్ గా చేరారు. ఆ తర్వాతి ఏడాదే సీపీఎం సభ్యుడిగా చేరారు. దేశంలో ఎమర్జెన్సీ కాలానికి ముందు ఆయన అండర్ గ్రౌండ్‌కు వెళ్లారు. ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ స్టూడెంట్ లీడర్‌గా ఏచూరి మూడుసార్లు ఎలక్ట్ అయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీగా, తర్వాత ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. అలా

7లో..

# అప్పట్లో ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ పదవి ఎలా ఇచ్చారు

- పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
- కౌశిక్ రెడ్డి కామెంట్లపై కేసీఆర్ కుటుంబంద క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఢిల్లీ పర్యటనలో భాగంగా మీడియాతో సీఎం చిట్ చాట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణమాలు చోటుచేసు కుంటున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా పార్టీ మారిన ప్రజాప్రతినిధుల అంశం ఇప్పుడు రాష్ట్రంలో అగ్గి రాజేస్తోంది. కాగా ఈ అంశంపై నాలుగు నెలల్లో శాసనసభ స్పీకర్ చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని హైకోర్టు కూడా తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిరాయింపుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

7లో..

# రేవంత్ సర్కార్‌కు హైకోర్టులో ఊరట

## - ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు


7లో..



# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు

- చంద్రబాబు సంచలన నిర్ణయాలు
- పరిశ్రమలకు సులభంగా అనుమతులు
- నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలని ఆదేశాలు
- ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు

7లో..



# హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసాన్ని ముట్టడించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్న బీఆర్ఎస్ నేతలు
- సీపీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతల బైఠాయింపు, అరెస్ట్ చేసిన పోలీసులు
- హైదరాబాద్‌కు దూరంగా బీఆర్ఎస్ నేతల తరలింపు , కార్యకర్తలు రచ్చరచ్చ



7లో..

# కాంగ్రెస్ జెండా ఎత్తిండే అన్నా సాయన్న

- కేసీఆర్ సర్కారుకు మూడు చెరువుల నీళ్లు తాగించిన మెట్టు సాయి
- మూడు రంగుల జెండా పట్టిన మెట్టు సాయన్న
- ఆనాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో మెరిసిన ధృవతార
- అప్పటి అధికార బీఆర్ఎస్'ను ముప్పతిప్పలు పెట్టిన నేత
- ప్రజా పాలన కోసం కౌరవ సైన్యాన్ని ఎదురించిన కాంగ్రెస్ లీడర్
- ప్రభుత్వంలో ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్'గా బాధ్యతలు



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) మెట్టు సాయికుమార్. ఈ పేరన్నా , ఈ పదం విన్నా కేసీఆర్ అండ్ టీమ్ కు వెన్నులో వణుకు పుడుతుంది. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు ఈ కాంగ్రెస్ నాయకుడు. అంతేనా కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావు , కవిత , సంతోష్ రావు అధికార హవా నడుస్తున్న కాలంలో ఆ ప్రభుత్వంలో ఎన్నో ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కుటుంబ పాలనకు , వారి పెత్తనానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు సాయి కుమార్. ప్రజలను పీడించి సంపాదించిన అక్రమ ఆస్తులకు వ్యతిరేకంగా పోరాడిన కాంగ్రెస్ యోధుల్లో మెట్టు సాయి కుమార్'ది ప్రత్యేక శైలి.

### కేసీఆర్ మాయ...

అది 2014 సంవత్సరం. అప్పటి కేంద్రంలోని యూపిఏ సర్కారు , జూన్ 2ను తెలంగాణ ఏర్పాటు దినోత్సవంగా ప్రకటించింది. దీంతో 2014 మేలో తెలంగాణ అసెంబ్లీకి ఎలక్షన్స్ జరిగాయి.
ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ మాయ మాటలు నమ్మిన తెలంగాణ ప్రజలు 64 సీట్లు ఇచ్చి అప్పటి అధికార పార్టీని గద్దె దించారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది.
దీంతో అప్పటి టీఆర్ఎస్ పార్టీలోకి అన్ని పార్టీల నుంచి రాజకీయ వలసలు జోరుగా సాగాయి. కానీ నిఖార్సైన పార్టీ శ్రేణులు , నిజాయితీ గల కార్యకర్తలు , పార్టీని నమ్ముకున్న నాయకులు మాత్రమే కాంగ్రెస్ పార్టీని అట్టిపెట్టుకుని పనిచేశారు. నిరంకుశ కేసిఆర్ ప్రభుత్వానికి ఎదురెళ్లారు. ధర్నాలు , రాస్తారోకోలు, ముట్టడి కార్యక్రమాలు చేశారు. లాఠీ దెబ్బలు తిన్నారు. జైళ్లకు వెళ్లారు. బయటకు వచ్చాక మళ్లీ పోరాడారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొరకరాని కొయ్య...

కుటుంబ దోపిడీ నుంచి తెలంగాణ విముక్తి జరగాలని, ప్రజా పాలన కావాలని ప్రజలు కోరుకున్నట్లే కాంగ్రెస్ కూడా కోరుకుంది. దీంతో నిరంకుశ రాజ్యం నశించాలని, తెలంగాణ ప్రజలకు దోపిడీ నుంచి విముక్తి కల్పించాలని సంకల్పించి ఆనాటి సర్కారుపై ప్రజా యుద్ధం ప్రారంభించింది. ఈ యుద్ధంలో ఆనాటి కాంగ్రెస్ కార్యకర్త, నేటి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ ముందు వరుసలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారాడు.
అందరిలాగే తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఎన్నో కలలు కన్న మెట్టు సాయి కుమార్ అక్కడే ఆగిపోలేదు.

### ఉత్తమ్ , రేవంత్ , మహేష్ కుమార్ నేతృత్వంలో....

తొలుత 2014లో పొన్నాల లక్ష్మయ్య సారథ్యంలో ఎన్నికలు ఓడిపోయిన కాంగ్రెస్ , తర్వాత పీసీసీ అధ్యక్షులుగా వచ్చిన



ఉత్తమ్ కుమార్ రెడ్డి , రేవంత్ రెడ్డి , ప్రస్తుత సారథి మహేష్ కుమార్ గౌడ్ వరకు అందరికీ చేదోడు వాదోడుగా నిలిచారు మెట్టు సాయికుమార్.
పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారి, కాంగ్రెస్ అదేశించినప్పుడల్లా , అధ్యక్షులు కోరుకున్నప్పుడల్లా విలువైన సేవలు అందించారు. తనదైన హైదరాబాదీ స్టయిల్ లో ప్రజలకు సేవలు అందిస్తూనే , కాంగ్రెస్ రాజకీయాలను ముందుకు తీసుకెళ్లారు.

### మత్స్యకారులను ఏకం చేసిన చాణక్యుడు....

2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డింది. ఈ క్రమంలోనే ఫిషర్మెన్ కాంగ్రెస్ సారథిగా మత్స్యకారులను ఏకం చేసిన సాయి కుమార్, అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో అధికార కేసిఆర్ పార్టీని చిత్తుగా ఓడించడంలో సాయి కుమార్ భాగమయ్యారు. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మెట్టుకు ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ బాధ్యతను ఇచ్చి సత్కరించింది రేవంత్ రెడ్డి సర్కారు.

### రేవంత్ రెడ్డి , మహేష్ కుమార్ గౌడ్' ఆశీస్సులతో...

తనపై నమ్మకంతో అటు పార్టీలోనూ , ఇటు ప్రభుత్వ బాధ్యతలు సైతం అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి , పీసీసీ కొత్త అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నారు. ఇదే క్రమంలో మత్స్యకారులకు సంక్షేమం అభివృద్ధిని అందించేందుకు శ్రమిస్తున్నారు.

# ఏచూరి ఆశయ బాటలోలి కొనసాగుతాం

**జిల్లా కేంద్రం పోస్టాఫీసు వద్ద ఏచూరి కి నివాళి**

**సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి**




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) సీపీఎం పార్టీ ఆలిండియా కార్యదర్శి సీతారం ఏచూరి ఆశయ సాధన కోసం మెదక్ జిల్లా కమిటీ పని చేస్తుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అన్నారు. అనారోగ్యం తో 12 వ తేదీన డిల్లీలో ఏమ్స్ ఆసుపత్రిలో చనిపోయారు. జిల్లా కేంద్రం అయిన పోస్టాఫీసు వద్ద ఆయన చిత్ర పటానికి సీపీఎం మెదక్ జిల్లా కమిటీ జిల్లా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం మాట్లాడుతూ సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో 1970లో సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం జర్నలిస్టు సీమా చిశ్తీని వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం. విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం)లో చేరారు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఆయన 1992లో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018 హైదరాబాద్ మహాసభలోనూ, 2021 కోజికోడ్ మహాసభలోనూ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతూ.. ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలక పాత్ర పోషించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు. ఆయన మరణం తో సీపీఎం పార్టీ దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతి లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె నర్సమ్మ, కె మల్లేశం బస్వరాజు జిల్లా కమిటి సభ్యులుసంతోష్, నాయకులు సత్యనారాయణ,కొమ్రయ్య, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# తప్పులను సరిదిద్దు కోని హిందీ మహా విద్యాలయం

**- కళాశాల యాజమాన్య నిర్లక్ష్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం - అటానమస్ పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కళాశాల**






**ఓయూ (ప్రశ్న న్యూస్)** పరీక్షల్లో ఫెయిల్ అయి బాధతో కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఈ రోజుల్లో పిల్లల్ని చదువులో ప్రోత్సహించాల్సింది పోయి, జరుగుతున్న తప్పుల్ని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిని టీ సీ లు ఇచ్చి పంపిస్తామని, విద్యార్థులపై కేసులు బనాయిస్తామని తల్లిదండ్రులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వైనం, కలశాలల యాజమాన్యం నిర్లక్షం వల్ల విద్యార్థుల ప్రాణాలకే ముప్పు వాటిల్లే వైనం, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సంఘటన విద్యానగర్లో ని హిందీ మహావిద్యాలయం లో వెలుగు చూసింది. హిందీ మహావిద్యలయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో జరుగుతున్న అవకతవకలపై గురువారం రోజు విద్యార్థులు కళాశాలలో ధర్నాకు దిగారు. పరీక్ష రాసిన విద్యార్థుల మెమో పై ఆబ్సెంట్ అని తప్పుగా ముద్రించి, పరీక్ష రాసిన విద్యార్థులకు మార్కులు ఒకరి వీ ఇంకొకరికి వేశారని, 80 శాతం విద్యార్థులు బ్యాక్ లాగ్స్ తో వెనుకబడ్డారని, ఇవన్నీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ తప్పిదం వల్లే జరిగాయని సాక్షాలతో సహా కొన్ని రోజుల క్రితం కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదిస్తే తప్పుల్ని సరిచేస్తామని హామీ ఇచ్చారని, హామీ ఇచ్చి నెలరోజులు గడిచిపోయిన ఇంతవరకు తప్పును సరిదిద్దలేదని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు ధర్నాకు దిగామన్నారు, న్యాయం జరిగేంత వరకు వెనకాడబోమని విద్యార్థులు భీష్మంచు కూర్చున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నీ సంప్రదించగా సాఫ్ట్వేర్ మార్చడం వల్ల తప్పిదాలు జరిగాయని, వాటిని సరి చేసి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని లిఖిత పూర్వక హామీ ఇచ్చారు.

# బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



ధర్పల్లి (ప్రశ్నన్యూస్) సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం స్థానిక ఎన్నికల నేపద్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని. బీసీ కుల గణన ఆధారంగా బీసీ లకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమం సంఘం తరపున ,జాతీయ చేనేత పద్మ సమైక్య నిజామాబాద్ తరపున విన్నవించు కుంటున్నామని జాతీయ చేనేత పద్మ సమైక్య నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్ తెలియజేసారు.

# మాకు న్యాయం జరిగేలా చూడండి

**ఎంపీ ఆర్ఆర్ఆర్ ను కలిసిన యల్లావుల సీతారాములు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అధికారులకు చెప్పి తమకు న్యాయం చేయాలనీ కోరుతూ యల్లావుల సీతారాములు పార్లమెంట్ సభ్యులు రఘు రాంరెడ్డి ని కలిశారు. రెవిన్యూ రికార్డుల్లో వారసత్వంగా తమ పేరిట ఉన్న భూమిని కొందరు తమ పేరిట దక్కించుకోవాలని చూస్తున్నారని, దీనిపై ఇప్పటికి పలువురు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం దక్కలేదని వయో భారంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు చెప్పి సత్వర పరిష్కారం చేపించమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన రైతు యల్లావుల సీతారాములు వినతిపత్రం అందించారు. సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని, కలెక్టరేట్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని తమకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన ఎంపీ ని కోరారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.

# అంగరం వైభవంగా గణేష్ పూజలు



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రుల్లో భాగంగా కృపారాంబాగ్ లో ప్రతిష్టించిన వినాయకునికి గణేష్ ఉత్సవ వ్యవస్థాపక సభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గత ఆరు రోజుల నుండి వైభవోపేతంగా నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని సభ్యులు తెలిపారు. గురువారం నాడు ఆరవ రోజు ప్రత్యేక పూజలను నిర్వహించి హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాధాల వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో మురళీ (లడ్డు),సంజయ్, కులకర్ణి,మనోజ్. వి.రాజేష్, రమణి, బి.ప్రభాకర్, శాంత్ కుమార్, సూర్య, శేషగిరి, శర్మాజీ తదితరులు పాల్గోన్నారు.


# రోడ్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



ములుగు(ప్రశ్న న్యూస్) ఏటూర్ నాగారం మండల ప్రజా పరిషత్ అధికారికి వినతి పత్రం ఏటూర్ నాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడిదల సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని చేపల మార్కెట్ రోడ్డు బౌండరీ లో కొంతమంది ప్రవేట్ వ్యక్తులు రోడ్డును ఆనుకొని రోడ్డును ఆక్రమించుకొని పండ్లు మరియు కూరగాయల షాపులు నడుపుతున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని రోడ్డు బౌండరీలో పల్లె షాపులు మరియు కూరగాయలు వ్యాపారం చేస్తున్న వారిని అక్కడనుండి తొలగించి వాహనదారులకు ట్రాఫిక్ ను నియంత్రించాలని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు వెంట పోయే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని ఇట్టి షాపులను నడిపే వారిని పిలిపించి అక్కడ నుండి షాపులు తీసేయాల్సిందిగా మండల పరిషధికారి మరియు మండల పరిషత్ ఎంపీ ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి గ వినతి పత్రాలు అందజేయడం జరిగింది ఇట్టి విషయంలో స్పందించిన ఎంపిడిఓ ఎంపీ ఓ వెంటనే షాపులు తొలగిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ర్యాలమడుగు గ్రామంలో ఘనంగా గణపతి నిమజ్జోత్సవం

**వెళ్లిరా గణపయ్య సంబరాల నడుమ గణనాథుని నిమజ్జనోత్సవం**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మంజీరా యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిష్ఠించి ఐదు రోజులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి గుర్రపు బొమ్మల బండి పైన గణనాథుని ఊరేగింపడం జరిగింది.మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో వినాయక శోభయాత్ర ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి గణేష్ మండలి సభ్యులు వీడ్కోలు పలికారు. వెళ్లిరా గణపయ్యా అంటూ సంబరాలు చేస్తూ సాగనంపారు. బుధవారం రాత్రి గణేష్ నిమజ్జన కార్యక్రమం శ్రీ సాయి గణేష్ మండలి, మంజీరా యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 5 రోజులు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథుని నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేసారు. ట్రాక్టర్ పై వినాయకుడిని ఊరేగించి బాణాసంచ కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో వినాయకుడిని ఊరేగించారు. అనంతరం గ్రామ శివారులోని పసుపులేరులో గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు శ్రీశైలం, రాజు,కేశవ్ రెడ్డి , నిఖిల్ గౌడ్ , వంశీ, వేణు రెడ్డి , అశోక్, ఉదయ్, సిద్దార్థ్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, యశ్వంత్ రెడ్డి, రవి, కార్తీక్, శివసాయి, మహేష్, అలీం, విక్రమ్, గోపాల్, యోగి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో యజ్ఞహోమం, అన్నదాన ప్రసాద వితరణ



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని బ్రదర్స్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం యజ్ఞాహోమాలు పుర్ణహృతి నిర్వహించి సాయంత్రం అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి ఇలాగే యజ్ఞం,అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనుగుల ప్రణయ్,వినయ్, దువ్వ రాజు, సృజన్, హనుమాన్లు, చింటూ, అజయ్, దాసరి శ్రీపద్, నందు, నితిన్,కృష్ణ, శ్రీరామ్, శశిధర్, కన్నా,మణిదీప్, మణికంఠ, దీక్షిత్, వరుణ్, హేమంత్ ,నీరజ్, మధు, వరుణ్ ఆదిత్య, హర్ష, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తి. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్ మరియు వ్యవసాయ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పధక పంపిణీ దారుల డిప్లమో కోర్సులో భాగంగా 48 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణలో నేర్చుకున్నటువంటి అంశాల మీద నేడు తుది పరీక్ష కృషి విజ్ఞాన కేంద్రం తునికి కౌడిపల్లి నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన మరియు పురుగు మందులు అమ్మేటువంటి డీలర్లు వ్యవసాయంలోని విత్తన దశ నుండి పంటకోత వరకు వివిధ దశల్లో వివిధ పంటల్లో చీడపీడ నివారణకు ఉపయోగించు పురుగు మరియు తెగుళ్ల మందుల మోతాదు తో పాటు ఏ విధంగా వాడాలో ఈ శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో తమ షాపుల వద్దకు వచ్చేటువంటి రైతులకు తర్ఫీదు ఇచ్చే విధంగా విత్తన డీలర్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణానంతరం సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని, రైతులు మోతాదుకు మించి పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల రైతుల పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా వాతావరణము నీరు కాలుష్యం అవడంతో పాటు పిచికారి చేసేటువంటి రైతుకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తున నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిత్యం రైతులు క్షేత్రస్థాయిలో విత్తన మరియు పురుగుమందుల కోసం డీలర్ల ను సంప్రదిస్తున్న నేపథ్యంలో పురుగుమందుల వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి వివిధ సాంకేతిక పద్ధతులను విత్తనం నుండి పంట కోత వరకు వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ఎరువుల డీలర్లకు 48 వారాలపాటు శిక్షణ ఇచ్చి వారికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది ఇది కేవలం ఎరువులు పురుగుమందుల డీలర్ల కే కాకుండా యువ రైతులకు కూడా సువర్ణ అవకాశం ఈ డిప్లమో కోర్సు చేసిన యువ రైతులకు సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంది ఈ సర్టిఫికేట్ ఆధారంగా ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను నెలకొల్పుకొని గ్రామస్థాయిలో ఆర్థిక అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప మేనేజ్ కన్సల్టెంట్, శ్రీ మతి సుధారాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు ,సుమతి వ్యవసాయ అధికారి రాష్ట్ర శిక్షణ కార్యాలయం , పుణ్య వతి కౌడిపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారులు స్వప్న, రాజ్ నారాయణ, డైసీ ఫెసిలిటేటర్లు అమరేశ్ కుమార్ ,నరేంద్ర ఎరువుల డీలర్ల లు పాల్గొన్నారు.

# బాలాపూర్ విఘ్నేశ్వరుడిని దర్శించిన మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు

- దేశంలోనే తెలంగాణను నంబర్ 1గా మారుస్తాన్న కోమటిరెడ్డి

- వినాయకుడి ఆశీస్సులతో తెలంగాణలో సంక్షేమం , అభివృద్ధి



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** ప్రసిద్ధ బాలాపూర్ విగ్నేశ్వరుణ్ణి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , శ్రీధర్ బాబు దర్శించారు. ఈ మేరకు వినాయకుడు ప్రత్యేక పూజలు చేశారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు, సహచర మంత్రి శ్రీధర్ బాబు గారితో కలిసి పర్యటించారు. అనంతరం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని భగవంతుడిని కోరుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.రాష్టం సంక్షేమం, సమ్మిళిత అభివృద్ధి సాధిస్తూ ప్రగతి వైపు పయనిస్తుందన్నారు.ముఖ్యమంత్రి , మంత్రులంత కష్టపడి వచ్చే నాలుగేళ్లలో విగ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్1గా నిలబెడతామని స్పష్టం చేశారు.

# అంగన్వాడి కేంద్రాల నుండే ఆరోగ్యవంతులుగా పిల్లలు

## (డి డబుల్యూ ఒ) - ఎస్ కె రసూల్ బీ అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో చిన్నారుల ఆట,పాటలతో కన్నుల పండగగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో (డి డబుల్యూ ఒ)ఎస్ కె రసూల్ బీ మాట్లాడుతూ. పోషణ్ అభియాన్ అని పిలవబడే ఈ మిషన్ భారత దేశంలో ప్రబలంగా వున్న పోషకాహార లోపంతో కుంగిపోవడం, రక్త హీనత, జనన బరువు తక్కువ సమస్యను పరిష్కరించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 2018 సంవత్సరంలో ప్రారంబించారని వారు పేర్కొన్నారు. ఈ మిషన్ యొక్క ముఖ్య లక్షణం పోషకాహార లోపాన్ని తగ్గించడం, దేశంలోని పిల్లల పోషకాహార స్థితిని



మెరుగుపరచడం. పోషణ్ అభియాన్ లో యుక్త వయస్కులు, పిల్లలు,గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లుల పోషకాహార ఫలితాలను మెరుగు పరచడానికి ఏర్పాటు చేసిన మన దేశం యొక్క ప్రధాన పథకమే పోషణ్ అభియాన్ అని అన్నారు. ఈ కార్యక్రమాలను ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు విజయ వంతంగా ప్రతి గ్రామంలో మండలాలలో దేశ ప్రగతిలో భాగంగా



కొనసాగించడం గర్వంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బి. మాలతి, ఎంపీడీఓ బాలకృష్ణ, డాక్టర్ సుశాంత్, సి డి పి ఓ స్వర్ణలత, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్ లు, హెల్త్ డిపార్ట్మెంట్, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గణేశుడికి ప్రత్యేక పూజలు మహా అన్నదాన కార్యక్రమము

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాదాద్రిభువనగిరిజిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మీగణేష్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శివగల్లీ,మెయిన్ రోడ్,వద్ద గణపతి మండపాన్ని, సందర్శించి గణపతిపూజ మహా అన్నదాన కార్యక్రమంలో ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మహాఅన్నదాన కార్యక్రమంలో అన్నదాత జ్ఞాపకార్ధంగా కీర్తిశేషులు తాళ్లపల్లి విశ్వనాథం, కీర్తిశేషులు గుండ్లపల్లి శంకర్, కీర్తిశేషులు దార క్రిష్ణ, అన్నదాతలుగా తాళ్లపల్లి నాగరాజు, గుండ్లపల్లి వంశీకృష్ణ, దార నవీన్, పల్లె ప్రవీణ్, పాకాల యాదమ్మ, మిట్ట వీరేశ్,ఈ కార్యక్రమం నిర్వహణ చేపట్టారు.మహా అన్నదాన కార్యక్రమంకు యాదగిరిగుట్ట పుర ఛైర్మన్ సుధా,వైస్ చైర్మన్ కాటం రాజు, వార్డు కౌన్సిలర్



గౌలికార్ అరుణరాజేష్ యాదగిరిగుట్ట బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, పయ్యావుల



శ్రీనివాస్, కొమ్మ గాని రాము, సుధ గాని స్వామి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు హాజరయ్యారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉద్రిక్త పరిస్థితులు

## - గాంధీని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ :** తెలంగాణలో పొలిటికల్ హీట్ నెలకొంది. బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానని సవాల్ చేసిన అరికెపూడి గాంధీ తన అనుచరులతో కలిసి కొండాపూర్‌లోని ఆయన నివాసానికి గురువారం ఉదయం వెళ్లారు. గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని ఇటీవల కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించగా.. దీనిపై గాంధీ సైతం అదే స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భారీగా మోహరించగా.. గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, గుడ్లు, టమోటాలతో దాడి చేశారు. ఇంట్లో పూలకుండీలతో అద్దాలను ధ్వంసం చేశారు. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఒక్కసారిగా లోపలికి దూసుకురావడంతో పోలీసులు సైతం వారిని అదుపు చేయలేకపోయారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్దే అరికెపూడి గాంధీ తన అనుచరులతో బైఠాయించారు. పోలీసులు ఆయన్ను అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేయగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని బయటకు పిలవాలని.. లేకుంటే తననే లోపలికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు, గాంధీ అనుచరుల మధ్య తోపులాట జరిగింది. కొందరు అనుచరులు గేటు తోసుకుంటూ లోపలికి వెళ్లారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతున్న క్రమంలో పోలీసులు గాంధీని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటి నుంచి కౌశిక్ రెడ్డి తీరు సరిగ్గా లేదని అరికెపూడి గాంధీ మండిపడ్డారు. ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాలైందని.. ఆయన కోవర్టుగా వ్యవహరించారని విమర్శించారు. కౌశిక్ రెడ్డి వ్యక్తిత్వం తెలుసుకోకుండా బీఆర్ఎస్‌లో స్థానం కల్పించారని.. ఆయన ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కాగా, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. 'అరికెపూడి తనతో పంచాయతీ అని పదే పదే చెబుతున్నారు. బీఆర్ఎస్ బీ ఫాంపై గెలిచి కాంగ్రెస్‌లో ఎలా చేరుతారు.?. భూ పంచాయతీలో సెటిల్‌మెంట్ల కోసమే కాంగ్రెస్ గూటికి వెళ్లారు. ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలి. అరికెపూడి బీఆర్ఎస్‌లో ఉంటూ తెలంగాణ భవన్‌కు రావాలి. అక్కడి నుంచి ఇద్దరం కేసీఆర్ వద్దకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్‌లో చేరితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి. శుక్రవారం ఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి గాంధీ ఇంటికి వెళ్తాం. ఆయన్ను సాదరంగా తోడ్కొని కేసీఆర్ వద్దకు వెళ్తాం. కాంగ్రెస్‌లో చేరలేదని అరికెపూడి అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యే కాబట్టే ఆయన ఇంటికి వెళ్తామంటున్నాం.' అని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.అటు, తన ఇంటి వద్ద అరికెపూడి ఆందోళన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. సామాన్య ప్రజలకు ప్రభుత్వం ఎలా రక్షణ ఇస్తుందని ప్రశ్నించారు. 'హత్య చేయడానికే నా ఇంటి వద్దకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిస్తాం. గురువారం అరికెపూడి గాంధీ చేసిన చర్యకు శుక్రవారం ప్రతిచర్య ఉంటుంది. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డను. దాడి విషయాన్ని సీపీ దృష్టికి తీసుకెళ్దామని ఫోన్ చేస్తే ఎత్తలేదు. శుక్రవారం ఉదయం అరికెపూడి ఇంటికెళ్లి గులాబీ కండువా కప్పుతాం.' అని పునరుద్ఘాటించారు.

### రాళ్లతో దాడి... ఉద్రిక్తం

ఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ–కౌశిక్‌రెడ్డి సవాల్–ప్రతి సవాల్ మధ్య వాతావరణం వేడెక్కింది. కౌశిక్‌రెడ్డి విసిరిన ఛాలెంజ్‌ను స్వీకరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రంగంలోకి దిగేశారు. తన ఇంటి నుంచి నేరుగా కొండాపూర్‌లోని కౌశిక్ నివాసానికి చేరుకున్నారు.ఈ క్రమంలో గాంధీ అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేశారు. గేటు ఎక్కి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే ఇంటిపై గాంధీ మద్దతుదారులు రాళ్లు, చెప్పులు టమాటాలు విసిరారు. దీంతో కౌశిక్ ఇంటి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పరిస్థితి గమనించిన పోలీసులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఇటు గాంధీ మద్దతుదారులు.. అటు కౌశిక్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కార్యకర్తలను నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా సరే గాంధీ మద్దతుదారులు వెనక్కి తగ్గలేదు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.. నీ ఇంటి కొచ్చా.. దమ్ముంటే బయటకి రా అంటూ డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి కోవర్టు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవర్టుల మూలంగా పార్టీ నాశనం అయ్యిందని దుయ్యబట్టారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని విరుచుకుపడ్డారుమహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతావా అంటూ మండిపడ్డారు గాంధీ. కరీంనగర్ నుంచి నీవు బతకడానికి రాలేదా అంటూ ప్రశ్నించారాయన. క్రిమినల్ అని తెలిసి గవర్నర్ దూరంగా పెట్టింది వాస్తవం కాదా? అంటూ విమర్శించారు గాంధీ.మరోవైపు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అదేస్థాయిలో రెచ్చిపోయారు. తెలంగాణ పవరేంటో రేపు చూపిస్తానన్నారు. ఈ క్రమంలో నాన్ లోకల్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. చివరకు పరిస్థితి గమనించిన పోలీసులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని అదుపులోకి తీసుకుని మరో ప్రాంతానికి తరలించారు.

### సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రాజకీయాలు మరోసారి కాకమీద ఉన్నాయి. దీనిపై ప్రెస్‌మీట్ పెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్‌పైన, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై తీవ్ర విమర్శలు చేశారు. సిగ్గు ఉంటే పార్టీ మారిన స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలని అన్నారు. లేకుంటే వారందరికీ చీర గాజులు పంపిస్తానంటూ అన్నారు. వాటిని వేసుకొని తిరగాలని సూచించారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీపై కూడా కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని సవాల్ చేశారు. లేకుంటే తానే గాంధీ ఇంటికి వెళ్లి గులాబీ జెండా ఆయన ఇంటిపై ఎగరేసి వస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెడతానంటూ సవాల్ చేశారు. కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఆయన్ని ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఆయన ఇంటి చుట్టూ పోలీసులు మోహరించారు. ఆతన ఇంటి నుంచి వెళ్లి గాంధీ ఇంటి వద్ద హడావిడి చేస్తే సమస్యలు ఎదురవుతాయని భావించిన పోలీసులు ఆయన్ని బయటకు రాకుండా కట్టడి చేస్తున్నారు. ముందు జాగ్రత్తగా అరెస్టు చేసే వేరే ప్రాంతానికి తరలించే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేసారు. 11 గంటలకు తన ఇంటికి కౌశిక్ రెడ్డి రాకపోతే 12 గంటలకు తానే స్వయంగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానంటూ సవాల్ చేశారు గాంధీ. కేసీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని తనకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు. కానీ కౌశిక్ రెడ్డి లాంటి బ్రోకర్లతోనే అసలు సమస్య వస్తోందని మండిపడ్డారు. దీంతో అరికెపూడి ఇంటి వద్ద కూడా భారీగా పోలీసులు మోహరించారు. ఆయన్ని కూడా హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మహిళా నేతలు ఫైర్ అయ్యారు. ఆయన చేసిన చీరా గాజుల విమర్శలపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ద

అసలు బీఆర్ఎస్ పుట్టుకే ఫిరాయింపులతో మొదలైందని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి మాటలు పదే పదే మాట్లాడితే మాత్రం కౌశిక్ రెడ్డికి కచ్చితంగా చెప్పుతో బుద్ధి చెబుతామన్నారు. ఆయన మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. పదేళ్లు పార్టీ ఫిరాయింపులను కేసీఆర్ ప్రోత్సహించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. వీటిని ప్రోత్సహించిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఏం పంపాలని ప్రశ్నించారు.

## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం..

# నలుగురు మృతి

**తిరుపతి** తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ఓ కంటైనర్ అదుపుతప్పి కారు, బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయ్యింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.ఈ ప్రమాదానికి కారణమైన కంటైనర్.. టమాటా లోడుతో చెన్నైకి వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన

# బిజెపి శ్రేణులు

**హైదరాబాద్** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఎల్బీనగర్ చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ భారతదేశం యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని తెలపాల్సింది పోయి భారతదేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమని ఆయన అన్నారు. కులాల మధ్యన మతాల మధ్యన చిచ్చుపెట్టే విధంగా రాహుల్ గాంధీ ప్రయస్తిస్తున్నారని సమా రంగారెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ గాంధీ దేశద్రోహానికి పాల్పడే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి కార్పొరేటర్లు, బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రి చేతిలో తనయుడి హతం.






**ఆత్మకూర్( ఎస్)** మద్యానికి బానిసై డబ్బుల కోసం వేధిస్తుండగా విసుగు చెందిన తండ్రి కుమారుడిని గొడ్డలితో నరకడం తో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్త తండా ఆవాసం బాపూజీ తండాలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బానోత్ కిరణ్ (36) మద్యానికి బానిసై డబ్బులు ఇవ్వాలంటూ తల్లిదండ్రులతో పాటు భార్యను వేధిస్తున్నాడు. బుధవారం భార్య సౌజన్య ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ కు వెళ్ళగా తన భార్యను హాస్పిటల్ లో చూపించడానికి డబ్బులు ఇవ్వాలంటూ కిరణ్ తన తండ్రి బానోతు పంతులు పై ఒత్తిడి తీసుకువచ్చాడు ఈ సమయంలో విసుకు చెందిన పంతులు పక్కనే ఉన్న గోడలతో కిరణ్ పై దాడి చేయగా తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు ఘటన స్థలాన్ని సిఐ సురేందర్ రెడ్డి ఎస్సై సైదులు సందర్శించారు. మృతుని భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

# సూర్యాపేటలో కేంద్ర బృందం పర్యటన

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లాలో భారీ వర్షాలు వరదలతో ఏర్పడ్డ పంట నష్టం సహా ఇతర ఆస్తులు రహదారుల డ్యామేజ్ లను కేంద్ర బృందం స్వయంగా పరిశీలిచింది. కోదాడ నియోజకవర్గనీలోని అనంతగిరి, కోదాడ మండలాల్లో కేంద్ర బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించింది. అనంతగిరి మండలంలోని గోండ్రియాల, కోదాడ మండలంలోని తొగర్రాయి, కూచిపూడి గ్రామాల్లో ధ్వంసమైన ఇండ్లు, నష్టపోయిన పంటలు, ఇసుక మేటలు వేసిన పంటపొలాలు.. కోతకు గురైన రహదారులను కేంద్ర బృందం పరిశీలించింది. తరువాత నడిగూడెం మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ తెగి ధ్వంసమైన పంటలు, ఇసుక మేటలు సహ తీవ్ర నష్టం, ఆస్తి నష్టం సహా.. గండ్లు పడ్డ చెరువులు.. ధ్వంసమైన రోడ్లకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ తేజన్ నంద్ లాల్ పవార్ సహ ఇతర అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. కోదాడలో మృతి చెందిన కుటుంబాలతో మాట్లాడారు. కేంద్ర బృందం స్థానిక రైతులతో, ప్రత్యేక్ష సాక్షుల దగ్గర వివరాలు సేకరించారు.

# లారీని ఢీకొన్న కారు ..ఇద్దరికి గాయాలు

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ రోడ్డు ప్రమాదం లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వర్ధాన స్కూల్ వద్ద ఆగి ఉన్న లారీని ఏర్టిగా కార్ టిఎస్ 08 జీ వై 5688 ఢీ కొట్టింది. కార్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు , రాంపల్లి దాయర గ్రామానికి చెందిన దూసరి సాకేత్ 21 , ఇంద్రసేనా రెడ్డి 21 గా గుర్తించారు. తీవ్ర గాయాలైన ఇద్దరినీ స్థానిక ఆసుపత్రికి తరలింపు , పరిస్థితి విషమం గా ఉంది.

# నల్సార్‌లా యూనివర్సిటీ విద్యాదర్లు నిరసన

**మేడ్చల్** మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ మండలం కేంద్రంలోని నల్సార్ లా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసన చేస్తున్నారు.నల్సార్ లా యూనివర్శిటీలో ఎంబీఏ 4వ సంవత్సరం విద్యార్థి వర్షిత్ ఆధ్వర్యంలో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో లా విద్యార్థులతో సమానంగా తమకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన గేటు ముందు బిబిఏ, ఎంబీఏ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.

# జగన్ విమర్శలను తప్పు పట్టిన గంటా

ద

**విశాఖపట్నం** వరద బాధితులకు అన్ని విధాల అండగా నిలుస్తున్న ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు చేయడాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రంగా తప్పుబట్టారు. వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేయడంతో ప్రజలపై జగన్ కక్షగట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ మునిగిపోతున్న పడవ అన్న గంటా శ్రీనివాసరావు... కూటమి పార్టీలు గేట్లు ఎత్తితే జగన్ తప్ప... వైసీపీలో ఎవరు ఉండరని అన్నారు. పట్టణీకరణలో భాగంగా భీమిలి నియోజకవర్గ పరిధిలోని 3 రూరల్ మండలాలను కార్పోరేషన్ లో కలుపుతూ చేసిన ప్రతిపాదనలకు అన్ని వర్గాల ప్రజలు ఆమోదం తెలిపారని విశాఖలో నిర్వహించిన సమావేశంలో ఆయన తెలిపారు

# కాకాణిపై సోమిరెడ్డి ఫైర్

**నెల్లూరు** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. సూరాయపాళెంలోని ఇసుక రీచ్ విషయంలో కాకాణి చేసిన ఆరోపణల నేపథ్యంలో, రీచ్ ని టీడీపీ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఒక్క ట్రాక్టర్ ఇసుక కూడా బయటకు వెళ్లకుండానే, 100 కోట్ల ఆరోపణలు తనపై చేయటానికి కాకాణికి సిగ్గుండాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కాకాణి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించారని చెప్పారు. తనకు 1000 కోట్ల ఆస్తులున్నాయని విమర్శలు చేశారని.. ఇప్పటికీ నిరూపించలేకపోయారని తెలిపారు. ఇప్పటికైనా జాగ్రత్తగా మాట్లాడాలని.. నోరు అదుపులో పెట్టుకోవాలని కాకాణిని హెచ్చరించారు.

# ప్రకాశం బ్యారేజిని పరిశీలించిన కేంద్ర బృందం

**విజయవాడ** విజయవాడలో ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం సందర్శించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నష్టం సంభవించింది. ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీ, తెలంగాణలలో ఏరియల్ సర్వే నిర్వహించారు.కేంద్ర బృందం బ్యారేజీని పరిశీలించింది.

బ్యారేజీ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు కేంద్ర బృందానికి వెల్లడించారు. ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు ఇందుకు సంబంధించిన వివరాలను అందించారు. ఈ నెల 1న రికార్డ్ స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందన్నారు. కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో పరిస్థితి, ముంపునకు సంబంధించిన వివరాలను ఈ బృందం దృష్టికి తీసుకువెళ్లారు.

# ఏచూరి మృతి పట్ల బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం



**హైదరాబాద్** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రజా ఉద్యమాలకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు.ఏచూరి మరణం, దేశ రాజకీయాలకు, కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలు విస్తరిస్తాం

**– చైర్మన్ కే శివసేనారెడ్డి**



**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టిన ఈ తొమ్మిది నెలల కాలంలో అన్ని రంగాల్లోనే మార్పు సాధిస్తున్నట్లుగానే క్రీడారంగంలో సమూలమైన మార్పులు సాధిస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. ఈరోజు ఎల్బీ స్టేడియం లోని తన చాంబర్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాతక్రీడలకు చారిత్రాత్మకమైన బడ్జెట్ 364 కోట్లు కేటాయించడం జరిగిందని, గ్రామీణ క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇచ్చేందుకు నూతన క్రీడా విధానానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. ప్రతి లోక్సభ నియోజకవర్గానికి ఒక స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేస్తూ వాటిని ఏర్పాటు చేయబోయే స్పోర్ట్స్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తూ సత్వర చర్యలు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాదు నగరాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు,ఫోర్త్ సిటీ,ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణం, గోల్ఫ్ క్లబ్ కు ఏర్పాట్లు తో పాట క్రీడలకు ప్రాధాన్యత కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని శివసేన రెడ్డి తెలిపారు.నగరంలో ఉన్న అన్ని స్టేడియాల పునరుద్ధరణ కై చర్యలు చేపడుతున్నామని,జాతీయ అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేందుకు అన్ని స్టేడియాలను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. హైదరాబాద్ కి షాన్ హమారా షెహర్ కి జాన్ లాగా పేరు పొందిన ఫుట్ బాల్ కు పునర్ వైభవం తీసుకొచ్చేందుకుఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ కప్ 2024 ఘనంగా నిర్వహించడము జరిగిందని ప్రతి క్రీడాంశానికి తగిన ప్రాధాన్యహిస్తూ మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన తెలిపారు జాతీయ క్రీడా దినోత్సవం ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా నిర్వహించామని ఆగస్టు 27 28 29 తేదీలలో మూడు రోజులపాటు ఘనంగా వేడుకలు నిర్వహించడమే కాకుండా రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో కూడా ఘనంగా జాతీయ దినోత్సవాన్ని నిర్వహించి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నామని ఆయన వివరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చే ప్రాధాన్యతను విస్పష్టంగా ప్రకటించడం జరిగిందని శాసనసభ చరిత్రలో క్రీడల పట్ల అంత సుదీర్ఘమైన చర్చ జరిగిన సందర్భాలు ఆయన అన్నారు. క్రీడారంగ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన భరోసాతో నూతన యావత్ తెలంగాణ క్రీడ సమాజంలో నూతన ఉత్సాహం నెలకొందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి గారితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రివర్యులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలకు హాజరై క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం అందించారని వివిధ జిల్లాలలో యావత్ క్యాబినెట్ మంత్రులు గౌరవ శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు విరివిగా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆయన వివరించారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా నేను బాధ్యతలు చేపట్టిన దాదాపు ఈ రెండు నెలల కాలంలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు రేవంత్ రెడ్డి గారిప్రభుత్వమిచ్చిన నైతిక మద్దతుతో వి వివిధ క్రీడా సంఘాల సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలు విరివిగా చేపడుతూ క్రీడా సమాజానికి మరింత చేరువవుతామని ఆయన ప్రకటించారు.

# సాగర్‌లో తగ్గుముఖం పడుతున్న వరద

**నల్లగొండ** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్.. 8 5 క్రస్ట్ గేట్లు ద్వారా.. 64632క్యూసెక్కుల విడుదల చేనసారు. ఇన్ ఫ్లో 107942 ఔట్ ఫ్లో: 107942 క్యూసెకులు. పూర్తిస్థాయి నీటిమట్టం: 590 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం: 589.80 అడుగులు. పూర్తి నీటినిల్వ సామర్థ్యం: 312 టిఎంసి. ప్రస్తుత నీటినిల్వ సామర్థ్యం: 311.4474టీఎంసీ.

# కొనసాగుతున్న పడవలసా రాకపోకలు

**పి.గన్నవరం** అయినవిల్లి మండలం ముక్తేశ్వరం కాజ్వే పై వరద నీరు చేరడంతో లంక గ్రామాల ప్రజలు పడవల పై రాకపోకలు కొనసాగిస్తున్నారు.అయినవిల్లిలంక, వీరవెల్లిపాలెం, పల్లపులంక, అద్దంకివారిలంక గ్రామాలకు నిలిచిపోయిన రవాణా వ్యవస్థ.ఇప్పటికే పి.గన్నవరం మండలం గంటిపేదపూడిలో నాలుగు గ్రామాలు పెదపూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట, ఊడిమూడిలంక గ్రామాలు నేటికి జలదిగ్బంధంలో ఉన్నాయి.మరోపక్క చాకలిపాలెం వద్ద కోనసీమ-పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే కనకాయిలంక కాజ్ వే పైకి వరదనీరు చేరడంతో పడవల పైన రాకపోకలు కొనసాగుతున్నాయి. . పి గన్నవరం మండలం కె. ఏనుగుపల్లి లంక కాజ్వే పై వరద నీరు చేరింది.మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్వే పై వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిపేసారు. అప్పనపల్లి, పెదపట్నంలంక, బి. దొడ్డవరం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లంక గ్రామాలకు అధికారుల పర్యవేక్షణలో పడవలపై రాకపోకలు కొనసాగుతున్నాయి.

# సెబ్ స్థానంలో ఎక్సైజ్

**గుంటూరు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)ను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో వైసీపీ హయాంతో ఏర్పాటు చేసిన సెబ్ ను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు కేటాయించిన 4,393 మంది (70 శాతం) ఎక్సైజ్ శాఖ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకువచ్చే అవకాశం కనిపిస్తోంది. వైసీపీ హయాంలో సెబ్ ఏర్పాటు చేయకముందు ఉన్న తరహాలో ఎక్సైజ్ శాఖ వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సెబ్ రద్దు చేసేందుకు ఏపీ కేబినెట్ అమోదం తెలిపింది. ఈ క్రమంలో సెబ్ రద్దు చేస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులను ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు విడుదల చేశారు.సెబ్ ఏర్పాటు చేసే సమయంలో ఎక్సైజ్ శాఖలో ఉన్న 6,274 మంది సిబ్బంది ఉండగా, వారిలో 1,881 (30 శాతం) మందిని అదే శాఖలో ఉంచారు. మిగతా సిబ్బంది గత వైసీపీ ప్రభుత్వం సెబ్ లోకి తీసుకొచ్చింది. తాజాగా ఏపీ ప్రభుత్వం సెబ్ రద్దు చేయడంతో ఆ సిబ్బందిని తిరిగి మాతృశాఖ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కు తిరిగి తీసుకొస్తున్నారు. ఐజీ ర్యాంకు ఉన్న ఓ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో త్వరలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేయనున్నారు.గత ప్రభుత్వ హయాంలో మద్యంపై భారీగా దోపిడీ జరిగిందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో మద్యంపై టార్గెట్ పెట్టి, తమదైన రీతిలో మద్యంపై భారీగా అక్రమం సంపాదన పోగేశారని ఆరోపణలున్నాయి.

క్రెడిట్, డెబిట్ కార్డులు, ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ బదులుగా ఆఫ్‌లైన్ విధానంలో మద్యం విక్రయాలతో అపరిమిత దోపిడీకి వైసీపీ ప్రభుత్వం తెరతీసిందని టీడీపీ, బీజేపీ నేతలు పలుమార్లు ఆరోపించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ సైతం ఓసారి మద్యం దుకాణానికి వెళ్లి ఆరోజు జరిగిన మద్యం విక్రయాలు, లెక్కలు చెక్ చేసి లెక్కలు బయటపెట్టడం అప్పట్లో దుమారం రేపింది. మద్యంపై జగన్ భారీగా పోగేశారని, లిక్కర్ విక్రయాల ఆదాయం తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్తోందని, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సైతం అప్పటి విపక్ష నేతలు ఢిల్లీకి వెళ్లి సైతం ఫిర్యాదు చేయడం తెలిసిందే

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్**

**– ధర్మపురిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**జగిత్యాల :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను అరికట్టి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రోజున ధర్మపురి పట్టణం లోని బ్రాహ్మణ సంఘంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మెగా వైద్య మరియు వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని,అకాల వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని,గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు కొంత డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు కావడం జరిగిందని, కానీ ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదనీ,గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు క్యాంపులను, టెస్టులను మూడు వంతులు పెంచడం జరిగిందని,ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ప్రజలు కూడా స్వచ్ఛందంగా జాగ్రత్తలు పాటించాలని,మున్సిపల్ అధికారులు శానిటైజేషన్ పనులపైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని,పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడ రాజీ పడే అవకాశం లేదని ఈ సందర్భంగా విప్ తెలిపారు.జ్వరాలు ప్రబలుతున్న వేళ ప్రజలు ఆందోళన చెందకుండా గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు రక్త పరీక్ష చేయు కిట్లు అందుబాటులో ఉన్నాయని, ఒకవేళ ఎక్కడైనా స్టాక్ తగ్గినట్లయితే మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వంతో మాట్లాడి సరిపడినంత స్టాకును తెప్పిస్తానని హామీ ఇచ్చారు.ఆనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకున్నట్లయితే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతంగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వాడిపడేసిన టైర్లు గాని, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, పగిలిపోయిన కుండలలో వర్షపు నీరు నిలిచి దోమలు పెరగడానికి ఆస్కారం ఉందన్నారు. కావున ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మొదలగు పరీక్షలు ఉచితంగా చేసి మందులు సరఫరా చేస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, జిల్లాలో ఇప్పటివరకు 230 డెంగ్యూ పాజిటివ్ గా నమోదు చేయబడ్డాయని, వీరి ఇంటి పరిసరాలలో 50 హౌసెస్ వరకు ఐరిస్ స్ప్రే చేయించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంఘీ సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, స్థానిక కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం.

**-టీపెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య.**

**జగిత్యాల** పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీ ఎన్జీవోల సంఘ భవన్ లో టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం లో మాట్లాడుతూ ..పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ సంఘంగా కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు.గత ప్రభుత్వం ఉద్యోగుల,పెన్షనర్ల స్నేహపూర్వక ప్రభుత్వమని చెప్పుకొని ఉద్యోగుల,పెన్షనర్లసంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని,కేవలం పెన్షన్ పైనే జీవిస్తున్న పెన్షనర్లకు సైతం ప్రతి నెలా పెన్షన్ సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడ్డామన్నారు.కొత్త ప్రభుత్వం ఒకటో తేదేనే పెన్షన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఐదు పెండింగ్ డి.ఏ.లు,పీ.ఆర్.సీ.ఫిట్మెంట్ 51 శాతం ఇవ్వాలని,కమ్యూటేషన్ 15 సంవత్సరంల నుంచి 12 సంవత్సరంలకు కుదించాలని,అన్ని కార్పోరేట్ అసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని,మార్కెటింగ్,దేవాదాయ,గ్రంథాలయ ,అటామనస్ బాడీ పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్.సౌకర్యాలు కల్పించాలని,పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్టరేట్ తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం,పాత పెన్షన్ పునరుద్ధరణకు,పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఈ మేరకు పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అధ్యక్షతన జిల్లా,మండల కమిటీలు తీర్మానాల ను ఏకగ్రీవముగా ఆమోదించారు. సమావేశంలో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు యాకూబ్,దేవేందర్ రావు,నారాయణ,ఉప్పుగళ్ల మురళీధర్,కరుణ,విజయ లక్ష్మి మండల సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



సైబర్ నేరాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా ఔఅఖీఖ పోర్టల్లో పిర్యాదు చేయండి.జగిత్యాల, సెప్టెంబర్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి):: పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులమని అగంతుకుల ఏదో ఒక నెంబర్ నుంచి ఫోన్ చేయడం, మీరు లేక మీ కుటుంబ సభ్యులు ఏదో కేసులో ఇరుక్కున్నారని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం, లేక సైబర్ నేరాలకు పాల్పడేందుకు వ్యక్తిగత వివరాలు అడగడం, లేదంటే నెంబర్ బ్లాక్ అవుతుందని దబాయించడం వంటి కేసులు పెరిగిపోయాయిని ఈలాంటి ఫోన్ కాల్స్ కు, గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాటలు, ఫోన్ లకు వచ్చే మెసేజ్ లకు, లింక్ లకు స్పందించవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకోరకంగా మోసాలకు పాల్పడుతున్నారని, ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించవద్దన్నారు. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ×సైబర్ నేరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్పీ ఇలా వివరించారు× ×మీకు లాటరి, లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి. వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా ఔఅఖీఖ పోర్టల్ ష్ట్రbbiజూ:://ఇ.ఎవతీఇ.తీతిఎవ.ఐనీల.తిని/ లో ఫిర్యాదు చెయ్యండి.చైన్ మార్కెటింగ్(గొలుసుకట్టు) మోసాలు ,ఏదైనా కంపెనీ పేరుతో ముందుగా మీరు కొంత డబ్బు కట్టి జాయిన్ అవ్వండి ఆ తరువాత అందులో మరో ముగ్గురిని జాయిన్ చేయిస్తే మీకు లైఫ్ లాంగ్ ఇన్కమ్ ఉంటుంది అని చెప్పి మోసం చేస్తారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.

తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు.మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.”ఇంస్టాగ్రామ్” లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా ? మరి ఆ మెసేజి మీకు తెలిసిన వ్యక్తే పంపాడా ? తెలుసుకోండి, మోసపోకండి.సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు,మీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చునని జిల్లా ఎస్పీ సూచించారు.

# దాడి చేసిన వారిని శిక్షించాలి

**- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**హైదరాబాద్** అరెకపూడి గాంధి పై దాడికి నిరసనగా సీపీ ని కలుద్దాం అంటే ఆయన్ లేదని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కౌశిక్ రెడ్డి మీద దాడి చేసిన వారి మీద హత్య ప్రయత్నం కేసు నమోదు చేయాలి. వెంటనే వారిని అరెస్ట్ చేయాలి. దాడి వెనకాల అనుకూలంగా వ్యవరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. గేటెడ్ కమ్యూనిటీ దగ్గర వెయిటింగ్ చేయకుండా డైరెక్ట్ గా దాడి కు దిగారు. పోలీసులు దాడికి సహకరించారు. వెంటనే వారిని సస్పెండ్ చేయాలి. దాడి చేసిన వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలి. రెండు ప్రధాన డిమాండ్ లు నెరవేవేరే వరకు సీపీ ఆఫీస్ లోనే బైఠాయిస్తామని అన్నారు.

# పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందిచిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక

**పరవాడ** .27.08.2023న రాత్రి పరవాడ మండలం సాలపువానిపాలెం గ్రామంలో ఒక ఇంట్లో జరిగిన దొంగతనం కేసు చెందించునందుకు ఈ కేసుతో పాటు అనకాపల్లి టౌన్ మరియు విజయనగరం రూరల్ స్టేషన్ పరిదిలో జరిగిన మరొక రెండు నేరాలలో కూడా ముద్దాయిలుగా గుర్తించి తేదీ.10.09.2024 న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. మొత్తంగా ఈ మూడు నేరములకు సంబందించి సుమారు 17 తులల బంగారు వస్తువులను రికవరీ చేశారు. ఈ రికవరీ చేసిన సొత్తు విలువ సుమారు 12 లక్షల రూపాయలు పైబడి ఉంటుంది. ఈ కేసును ఛేదించడంలో ప్రావీణ్యం చూపిన పరవాడ ఇన్స్పెక్టర్, ఆర్ మల్లికార్జున రావు, సీసీస్ ఇన్స్పెక్టర్ కె అప్పల నాయుడు, సీసీస్ ఎస్ పి.రమేష్, పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన ఏఎస్ఐ బి.వై నాయుడు, కానిస్టేబుల్ జి.వి.వి.స్ . నాయుడు లను మరియు సీసీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ కె.జె .ఐ జి పి .కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ లు అప్పలరాజు, రామకృష్ణ లను అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ అభినందనలు తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయనిధికి డైమండ్స్ లయన్స్ విరాళం

**పశ్చిమగోదావరి** విజయవాడ వరద బాధితులు కి తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ తమవంతు సహాయం ?రు 25000/లు రూపాయిలు విరాళం స్థానిక శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కు అందచేశారు. తాడేపల్లిగూడెం గూడెం డైమండ్స్ సభ్యులు పలుమార్లు వరద ముంపు ప్రాంతంలో పర్యటించి సహకారం గా గురువారం విరాళం అందించామని 316జీ జిల్లా లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు తెలిపారు విశేష సేవలు అందిస్తున్న డైమండ్స్ సభ్యులు ను శాసనసభ్యులు బొలిశెట్టి అభినందించారు ఈకార్యక్రమలో లయన్స్ కెవి బాబు. పెన్మే త్స రాజగోపాల్ రాజు సూర్యనారాయణ రాజు ఉప్పలపాటి కాశీ విశ్వనాధరాజు అపర్ణ గ్రంధి ప్రసాద్ పేరిచర్ల వీరభద్ర రాజు ఆకుల సుబ్రహ్మణ్యం చెన్నా రెడ్డి సతీష్ ఎమ్.వి సునీల్.. నార్నిచిన్ని డాక్టర్ గురుస్వామి. డాక్టర్ సత్య నారాయణ జితేంద్ర. ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు



**హైదరాబాద్** తెలంగాణ భవన్ వద్ద భారీ పోలీస్ భద్రతను ఏర్పాటు చేశారు ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య నెలకొన్న ఉద్రిక్తత నేపథ్యంలో తెలంగాణ భవన్ వద్ద భారీ సంఖ్యలో పోలీసులను మోహరించారు. కాగా, ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కాంగ్రెస్ ప్రభుత్వం పీఏసీ చైర్మన్‌గా ప్రకటించినప్పటి నుంచి విమర్శల పర్వం మొదలైంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి.తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఆయన ఇంటిపై కోడి గుడ్లు, టమాటాలు విసిరేశారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కుర్చీలతో దాడికి దిగారు. ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. సవాళ్లు, ప్రతిసవాళ్ల నడుమ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి తన అనుచరులతో కలిసి వెళ్లారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే గాంధీ అనుచరులు పోలీసులను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు.ఈ క్రమంలో గేటు దూకి కౌశిక్ రెడ్డి ఇంట్లోకి చొచ్చుకెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. కోడిగుడ్లు, టమాటాలు విసిరేశారు. ఇంటి అద్దాలను కుర్చీలతో ఇంటి అద్దాలను పగులగొట్టారు. పోలీసులపై చేయిచేసుకున్నారు. ఇంత జరుగుతున్నా గాంధీ అనుచరులు, కాంగ్రెస్ గూండాలను పోలీసులు నిలువరించలేకపోవడం గమనార్హం. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంప్ ఆఫీస్‌పై దాడి ఘటన మరువక ముందే కౌశిక్ రెడ్డి ఇంట్లో కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించడం విశేషం.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలి

**- మగ్గిడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల/ధర్మపురి** విద్యార్థులకునాణ్యమైన భోజనాన్ని అందజేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ప్రిన్సిపాల్ ఆదేశించారు..ధర్మపురి మండలంలోని మగ్గిడి గ్రామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ను గురువారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా కలెక్టర్ తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూం ను తనిఖీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

నాణ్యమైన భోజనాన్ని రోజు వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. పాఠశాల కాంపౌండ్ వాల్ మరమత్తులను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ప్రిన్సిపాల్ ని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నరసింహ స్వామిని దర్శించుకున్న సినీ నటుడు రాజీవ్ కనకాల

**జగిత్యాల** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామినీ సినీనటుడు రాజీవ్ కనకాల గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆయనకు దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్, అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, రమణయ్య అర్చకులు నంభి నరసింహ మూర్తి, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల :** ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్ల నిర్మాణాల ప్రగతి అధ్వానరీతిలో ఉందని పనితీరు మెరుగుపరచుకొని ఈ వారంలో పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ ఏఈ, డిఇ లను ఆదేశించారుగురువారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రతిరోజు కనీసం రెండు పూర్తిస్థాయికి పది ఇల్లు స్టేజ్ కన్వర్షన్ స్థాయికి తీసుకురావాలని గత సమావేశంలో ఆదేశించినప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు శ్రద్ధ చూపకపోవడం బాధాకరం అన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద 2,600 గృహాల లక్ష్యానికి గాను కేవలం 243 మాత్రమే పూర్తిచేసి తొమ్మిది శాతం సాధించారని కలెక్టర్ అన్నారు. నందికొట్కూరు, పాములపాడు, ఆత్మకూరు, ప్యాపిలి, బేతంచెర్ల, మిడుతూరు, జూపాడు బంగ్లా తదితర మండలాలు జీరో శాతం కూడా సాధించలేదనన్నారు. జిల్లా యావరేజ్ లో దాదాపు 15 మండలాలు 10 శాతం పురోగతిని కూడ చూపలేదన్నారు. గృహ నిర్మాణాల పురోగతిపై ప్రతి గురువారం తాను సమీక్షిస్తానని గృహ నిర్మాణాల వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యం ఎక్కువ ఉన్న మండలాలు కూడా ఎందుకు చేయలేకపోతున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. వచ్చే వారానికి ఏదైతే పూర్తి చేస్తామని చెబుతున్నారో దానిపైననే సమీక్ష నిర్వహిస్తానన్నారు. వచ్చే వారానికి 500 గృహాలు పూర్తి కావాలని ఆమె ఆదేశించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి



**పత్తికొండ** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నాయకులు వరద బాధితుల కోసం సేకరించిన నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలను ప్రత్యేక వాహనంలో విజయవాడకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా పి. రామచంద్రయ్య మాట్లాడుతూ వరద బాధితులకు సహాయంగా సిపిఐ తమ వంతు బాధ్యతగా సేకరించిన 20 వేల రూపాయలు విలువచేసే నిత్యావసర వస్తువులు (బియ్యం, కందిపప్పు, మంచి నూనె) 50 వేల రూపాయలు విలువ చేసే నూతన వస్త్రాలను ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించి నేరుగా బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.భారీ వర్షాలకు విజయవాడ నగరం అతలాకుతలమై, 2.70 లక్షల కుటుంబాలు వరద నీటిలో మునిగి సర్వసం కోల్పోయి సాయం కోసం ఎదురుచూస్తున్నా, కేంద్ర ప్రభుత్వం తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. విజయవాడతోపాటు గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ జిల్లా లు వరద ప్రవాహానికి గురై తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి. భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, ప్రజా సంఘాల నాయకులు నెట్టికంటయ్య, వెంకటరామిరెడ్డి, గిడ్డయ్య గౌడ్, మాదన్న, నాగేంద్ర, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం పిడుగురాళ్లలో సిపిఐ విరాళాలు సేకరణ




**పిడుగురాళ్ల :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిడుగురాళ్ల మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పిడుగురాళ్ల పట్టణంలో విరాళాల సేకరణ జరిగింది. సేకరించిన మొత్తం సొమ్మును జిల్లా పార్టీ నాయకత్వానికి అప్పగించడం జరుగుతుందని సిపిఐ పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శిమందపాటి రమణారెడ్డి తెలిపారు.ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో రమణారెడ్డి తోపాటు పార్టీ సీనియర్ నాయకులు షేక్ హసన్, అక్కినపల్లి బాలయ్య, షేక్ కరీముల్లా, కృష్ణా నాయక్, సుజాత, వంగూరి అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

**- గౌరవ అధ్యక్షులువేణుగోపాల్**



**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ నిమజ్జోత్సవాలను ఏడాది ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి గణేష్ కేంద్ర కమిటీ గౌరవాధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త టి ఎం సి వేణుగోపాల్ గురువారం కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషిచేసిన పోలీసు శాఖ, అగ్నిమాపక దళ శాఖ, ఎలక్ట్రికల్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సిబ్బందికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర కమిటీ జిల్లా అధ్యక్షులు త్రినేత్ర మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమల శ్రీనివాసరెడ్డి, గణేష్ కేంద్ర కమిటీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బి . నీలకంఠేశ్వరం, కార్యాధ్యక్షులు మురళీధర్, కోశాధికారి దామోదర్ రెడ్డి, రమణయ్య, ఆంజనేయులు, గ్యాస్ పుల్లయ్య, తేళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదు

**- నటి హేమ**



**హైదరాబాద్** బెంగళూరు పోలీసుల ఛార్జిషీట్లో నా పేరు వచ్చినట్టు తెలిసింది. నేను డ్రగ్స్ తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం. ఛార్జిషీట్ నాకు వచ్చాక నేను స్పందిస్తాను. నాకు ఉన్న సమాచారం మేరకు డ్రగ్స్ రిపోర్ట్లో నెగిటివ్ అని ఛార్జిషీట్లో వేశారని అన్నారు.

# పత్తికొండ నియోజకవర్గం తరపున 23 లక్షల రూపాయల చెక్కు అందజేత

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కును అందజేసిన పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు**



**పత్తికొండ/తుగ్గలి** వరద బాధితుల సహాయార్థం కొరకు సేకరించిన విరాళాలను పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు.విజయవాడ సెక్రటేరియట్ నందు గురువారం రోజున పత్తికొండ నియోజకవర్గం తరఫున సేకరించిన 23 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి గాను పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే శాంబాబు మాట్లాడుతూ బుడమేరు వరద బాధితుల సహాయం కొరకు తమ నియోజ కవర్గం తరఫున 23 లక్షల రూపాయల చెక్కును సీఎం సహాయ నిధికి అందజేశామని,అదేవిధంగా వరద బాధితులకు నిత్యవసర కిట్లను కూడా పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, జ్ఞానేశ్వర్ గౌడ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయండి

**- పిసిసి చీఫ్ షర్మిలారెడ్డి తో సమావేశమైన డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా...**

పార్టీ సమస్తాగత నిర్మాణంపై, జిల్లాలో నెలకొన్న సమస్యలపై సుదీర్ఘ చర్చ..బద్వేలు ఉదయం ప్రతినిధికాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తో విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలకు సంబంధించి చర్చించినట్లు ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులు నియమింపబడిన షేక్ సైదా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె దిశ నిర్దేశం చేసారని, అలాగే జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలని ఆమె ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు, ప్రధానంగా వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం పూర్తి,మూతబడిన జిల్లా పాలపొడి కేంద్ర తిరిగి తెరిపించటం, అలాగే మార్కాపూరం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయడం, జిల్లాలో తాగునీరు సాగునీరు సమస్యలు కనిగిరి , దొనకొండ,ఇండస్ట్రియల్ కారిడార్, దొనకొండ ఎయిరో డ్రం అభివృద్ధి తదితర సమస్యలపై చర్చించినట్లు అవసరమైతే త్వరలోనే ఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఒంగోలు డిసిసి నూతన అధ్యక్షుడిగా మొట్టమొదటిసారిగా మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన తనను ఎంపిక చేసినందుకు షర్మిల రెడ్డి గారికి పూల బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు ఆమె చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలపర్తి విజేష్ రాజ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు సాగు భూములు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**రుద్రవరం** గిరిజనులకు సాగు భూములు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిన్నయ్య స్వామి చెంచు గూడెంలో గురువారము సిపిఎం పార్టీ కోటకొండ కొత్తూరు శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాల క్రితం ఎలాంటి స్థిర నివాసం లేక రైతుల పంట పొలాలలో జీవనం సాగిస్తున్న గిరిజనులంతా ఎర్రజెండా కింద ఐక్యంగా పోరాడి గిరిజన గూడాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ గూడెంలో 55 చెంచు కుటుంబాలు నివసిస్తున్నారని తెలిపారు. అప్పట్లో 30 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు 20 కుటుంబాలకు సాగుభూములు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఇప్పుడు కుటుంబాలు పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగిలిన గిరిజనులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. గిరిజనులకు ప్రభుత్వం పంపిణీ చేసిన సాగుభూమి తెలుగు గంగ ప్రధాన కాలువకు పైభాగాన అటవీ ప్రాంత సమీపంలో ఉండడం చేత సాగునీరు వందనం లేదని ప్రభుత్వం ఆ పంట పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భూమిలోని గిరిజనులకు సాగుభూమి ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని వృద్ధులకు ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని అడవి ద్వారా ఏమే జిగురు వంటి తదితర వాటి ఉత్పత్తులను సేకరించి అమ్ముకోవడం కొరకు గిరిజనులకు అవకాశం కల్పించి ఉపాధి కల్పిస్తూ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కొరకు గిరిజనులంతా ఐకమత్యంగా ఉండాలని గిరిజనులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చెంచుగూడెం కార్యదర్శి హనుమంతు సహాయ కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు పోలిరెడ్డి అజయ్ తదితరులు ఉన్నారు.

# ఏపీ మంత్రి సంధ్యారాణికి తృటిలో తప్పిన పెను ప్రమాదం

విజయనగరం ఆంధ్రప్రదేశ్ గిరిజనుల శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ప్రమాదం తప్పింది. ఆరికతోట సమీపంలో మంత్రి కాన్వాయ్ ప్రమాదానికి గురయ్యింది. విజయనగరం జిల్లా రామభద్రపురంలో ఆరికతోట దగ్గర మంత్రి కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ వాహనం టైరు పేలింది. దీంతో వాహనం అదుపు తప్పి మరో వ్యాన్‌ను ఢీకొట్టింది.

మంత్రి వాహనం ఆ వెనుకే ఉంది.. ఈ ప్రమాదం నుంచి సంధ్యారాణి తప్పించుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ఎస్కార్ట్ సిబ్బందికి గాయాలయ్యాయి. ఇద్దరు ఎస్కార్ట్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని విజయనగరం పట్టణంలోని ఆస్పత్రికి తరలించారు. సాలూరు నుండి మంత్రి మెంటాడ మండలం పర్యటనకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది.వెంటనే మంత్రి సంధ్యారాణి దగ్గరుండి ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.




## ఓటిటిలోకి వచ్చేసిన
# మిస్టర్ బచ్చన్

ఎన్నో అంచనాల మధ్య గత నెల ఆగస్టు15న ప్రేక్షకుల ముందుకు వచ్చి బోర్లా పడిన చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఒటిటిలోకి వచ్చేసింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో మాస్ మహారాజ రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి.విశ్వప్రసాద్ నిర్మించారు. 2018లో అజయ్ దేవ్‌గణ్ హీరోగా హిందీలో సూపర్ హిట్ అయిన రైడ్ చిత్రాన్ని కాస్త మార్పులు చేసి తెలుగులో రీమేక్ చేశారు. సినిమా షూటింగ్ ప్రారంభం నుంచి ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్లు, పాటలు, ప్రచార కార్యక్రమాలు సినిమాపై బాగా హైప్ తీసుకు రాగా థియేటర్లోకి వచ్చి తీవ్రంగా నిరాశ పర్చింది. ఇప్పుడు ఈ సినిమా ఈ గురువారం నుంచి ఓటీటీలోకి వచ్చింది. కథ విషయానికి వస్తే.. ఓ నిజాయితీ అధికారి, అవినీతి ఎంపీ మధ్య జరిగే క్యాట్ అండ్ మౌస్ గేమ్ ఈ చిత్రం. రాజకీయంగా అందరినీ శాసించే క్రూరుడు, అధికారులని ఓ రేంజ్‌లో భయపెట్టే ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతి బాబు) ఇంటిపై నిజాయితీ గల అధికారి బచ్చన్ రైడ్‌కు వెళతాడు. ఈ క్రమంలో బచ్చన్ ఆ ఇంట్లో రైడ్ చేయగలిగాడా, అక్కడ అతనికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనేదే కథ. అదే సమయంలో తన ఊరిలో ఓ మార్వాడి అమ్మాయితో బచ్చన్ ప్రేమ వ్యవహారం, సత్య కామెడీ ట్రాక్ ఇంకా ఓ నాలుగైదు క్యారుకట్ల చుట్టూ సినిమా సాగుతుంది. ఇప్పుడీ సినిమా నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే.. సినిమా అంతా మొదటి నుంచి చివరి వరకు రవితేజ మయంగా కనిపిస్తుంది. ప్రేక్షకులు రవితేజను ఎలా చూడాలనుకుంటారో దర్శకుడు అలానే చూపించాడు కూడా. కానీ ఆయన క్యారెక్టర్ ముందు ఇతర పాత్రలన్నీ తేలిపోయాయి. ఉన్నంతలో భాగ్యశ్రీ అందం, అమాయకపు నటన, పాటల్లో ఒలకబోసిన గ్లామర్, డ్యాన్స్ పెద్ద ఎస్సెట్. ఆ తర్వాత సత్య కామెడీ ఫస్టాఫ్‌ను నిలబెట్టగా సినిమా మొత్తానికి మిక్కీ జే మేయర్ సంగీతం చాలా బలాన్ని చేకూర్చింది.

సినిమా థియేటర్లలో చూడని వారు, ఎలాంటి అంచనాలు లేకుండా ఈ 'మిస్టర్ బచ్చన్' మూవీని ఒక్కసారి చూసేయవచ్చు.

## గీతరచయిత గురుచరణ్
# కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం. ప్రముఖ తెలుగు సినీ గీత రచయిత గురుచరణ్ (77) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక గురుచరణ్ మరణవార్త తెలుసుకున్న సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి లోనైంది. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నారు. గురుచరణ్ అసలు పేరు మానాపురపు రాజేంద్రప్రసాద్. ప్రముఖ దర్శకుడు మానాపురపు అప్పారావు, నటి ఎంఆర్ తిలకం దంపతుల కుమారుడు ఇతను. గురుచరణ్‌కు చిన్ననాటి నుంచే సినిమా పాటలు రాయడం అంటే ఆసక్తి ఉండడంతో ఆత్రేయ దగ్గర శిష్యరికం చేశాడు. అనంతరం దాదాపు దాదాపు రెండు వందలకు పైగా సినిమా పాటలు రాశారు. రౌడీ గారి పెళ్లాం లోని బోయవాని వేటుకు గాయపడిన కోయిల, అల్లుడుగారు సినిమాలోని ముద్దబంతి నవ్వులో మూగబాసలు లాంటి పాటలు అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచాయి.



## యూరోప్‌లో రోమాన్స్
# చేయనున్న సికిందర్



బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్, తమిళ డైరెక్టర్ ఏ.ఆర్.మురుగదాస్ కలయికలో తెరకెక్కుతోన్న చిత్రం 'సికందర్'. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్ కీలక పాత్రలు పోషిస్తుండగా.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దాదాపు రూ.400 కోట్ల బడ్జెట్‌తో సాజిద్ నడియాడ్‌వాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో నటించడానికి కాజల్ అగర్వాల్ ఓకే చెప్పిందని, ప్రస్తుతం ఆమె సెట్స్‌లోకి అడుగుపెట్టిందనేలా టాక్ వినబడుతోంది. ఇదిలా ఉంటే.. రెండు రొమాంటిక్ సాంగ్స్ షూట్ చేసే నిమిత్తం నేషనల్ క్రష్ రష్మిక మందన్నాతో కలిసి సల్మాన్ ఖాన్ యూరప్‌కు వెళ్తున్నారనేలా బాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్త 'సికందర్' సినిమాని వార్తలలో ఉంచుతూ, సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యేలా చేస్తోంది. సల్మాన్, రష్మికలపై రొమాంటిక్ సాంగ్స్‌ని యూరప్‌లో చిత్రీకరించేందుకు అన్నీ సిద్ధం చేశారని, టీమ్ ఇప్పటికే యూరప్ చేరుకుందనేలా బీటౌన్‌లో వినిపిస్తుంది. ఈ సాంగ్స్‌కి ఓ ప్రత్యేకత కూడా ఉండబోతుందట. అదేంటనేది త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. ప్రీతమ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ సినిమాను ఎప్పటిలానే మురుగదాస్ సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది.





## చిత్రసీమలో నెపోటిజం..
# నిజమేనంటున్న రకుల్

నెపోటిజం ఈ పదం సినిమా రంగంలో ఎక్కువగా వినిపిస్తుంటుంది. తమ సినిమా ప్రచారంలో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నటులకు తరచూ దానిపై ప్రశ్న ఎదురవుతుంటుంది. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ దీనిపై స్పందించారు. ఎలాంటి సినీనేపథ్యం లేకుండా పరిశ్రమకు వచ్చిన రకుల్.. టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ, తన కెరీర్‌లో నెపోటిజం కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపారు. ఏ విషయం గురించైనా నిర్మొహమాటంగా మాట్లాడే రకుల్.. బంధుప్రీతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పరిశ్రమలో నెపోటిజం ఉన్నమాట వాస్తవం. నేను దీని కారణంగా అవకాశాలు కోల్పోయాను. అవి నాకు దక్కలేదని బాధ పడలేదు. ఆ సినిమాలు నన్ను ఉద్దేశించినవి కాదని ముందుకుసాగాను. నా తండ్రి సైన్యంలో పనిచేసేవారు. ఆయన సలహాలు, అనుభవం నాకు ఎన్నో నేర్పాయి. చిన్నచిన్న వాటి గురించి ఆలోచించను. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం' అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు.

# దేవర మూవీ సెన్సార్ పూర్తి

## - 2 గంటల 57 నిమిషాల 58 సెకన్ల రన్‌టైమ్




ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన చిత్రం 'దేవర'. పార్ట్ 1 ఈ నెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. నిడివి: 2 గంటల 57 నిమిషాల 58 సెకన్లు. ఇటీవల బాక్సాఫీసు ముందుకొచ్చిన పలు చిత్రాల నిడివి దాదాపు 3 గంటలు ఉండటం గమనార్హం. కంటెంట్ బాగుంటే రన్‌టైమ్ ఎంతున్నా ప్రేక్షకుల ఆదరణ దక్కుతుందనే విషయాన్ని 'కల్కి' (180.56 నిమిషాలు), 'సరిపోదా శనివారం' (2: 50 గంటలు)లాంటి చిత్రాలు మరోసారి నిరూపించాయి. 'జనతా గ్యారేజ్' తర్వాత ఎన్టీఆర్– కొరటాల శివ కాంబోలో తెరకెక్కిన సినిమా కావడంతో ముందు నుంచీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విజువల్స్ అద్భుతంగా ఉంటాయని, చివరి 40 నిమిషాలు సినిమా లో హైలైట్ అంటూ ముంబయిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఎన్టీఆర్ అంచనాలు రెట్టింపు చేశారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నార్త్ అమెరికాలో అత్యంత వేగంగా టికెట్ల ప్రీ సేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచిన సంగతి తెలిసిందే. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది.

# హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ, ఆయన అనుచరులు చేసిన దాడిని ఖండిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు దాదాపు రెండు మూడు గంటల పాటు రోడ్లపై తిప్పారు. వారిలో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తదితర నేతలు ఉన్నారు. రెండు గంటలుగా 100 కిలోమీటర్లకు పైగా రోడ్లపైనే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తిప్పారు. ఒక వాహనాన్ని తలకొండ పల్లి మరో వాహనాన్ని కేశంపేట వైపు తిప్పారు. తలకొండ పల్లి వద్ద రోడ్డుకు అడ్డుపడి బీఆర్స్ ఎమ్మెల్యేలను తరలిస్తున్న వాహనాన్ని గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. కొత్తపేట వద్ద వెయ్యి మందికి పైగా బిఆర్ఎస్ కార్యకర్తలు చేరుకొని బీఆర్ఎస్ నాయకులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ నాయకులను కేశంపేట పోలీసు స్టేషన్ కు పోలీసులు తరలించారు. మరో వాహనాన్ని తలకొండపల్లి పోలీసు స్టేషన్ తీసుకు వెళ్లారు. తలకొండ పల్లి పోలీసు స్టేషన్ కు తరలించే మరో వాహనం మార్గమధ్యలో పంచర్ అయింది. తలకొండ పల్లి పోలీస్ స్టేషన్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు తమ సొంత వాహనాల్లో హైదరాబాద్ బయలు దేరారు. పోలీస్ వ్యాన్ లోకి లాక్కెళ్లడంతో చేతికి గాయమై బాధ పడుతున్న హరీష్ రావు పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకుని కేశంపేట పోలీస్ స్టేషన్ కు వేల సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కేశంపేట పోలీస్ స్టేషన్ పరిసరాలు మార్మోగాయి. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను విడిచిపెట్టే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని కార్యకర్తలు చెప్పారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

దక్కుతుందని పలువురు సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, వినోద్ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. దళిత కోటాలో వీరిద్దరిలో ఒకరికి అచేచ అవకాశం ఉందని చెబుతున్నారు. మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తమ సీనియార్టీని గుర్తిస్తారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తమ తమ జిల్లాల్లో తామే ఉండటాన్ని ప్లస్ పాయింట్ గా ఎంచుకుంటున్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ మంత్రి పదవుల కోసం హైకమాండ్ వద్ద తమ పలుకుబడిని ఉపయోగించుకుంటున్నారు. ఎవరికి చాన్స్ వస్తుందా అన్నది సస్పెన్స్ గానే ఉంది.

### రేవంత్ లిస్ట్ వేరే

రేవంత్ రెడ్డి తనకు విధేయులుగా ఉండేవారిని పాలనలో తన వేగాన్ని అందుకునే వారిని సామాజిక సమీకరణాల్ని చూసుకుని కొన్ని పేర్లు రెడీ చేసుకున్నారు. గతంలోనే ఆయన ఆ జాబితా సమర్పించారు. కానీ ఇతర సీనియర్ నేతల అభ్యంతరాలతో గ్రీన్ సిగ్నల్ రాలేదు. గతంలో ఆగిపోయినా తాను అనుకున్నట్లుగానే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ చీఫ్ పదవి ఇప్పించుకున్నట్లుగానే మంత్రి పదవుల విషయంలోనూ తాను అనుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా హైకమాండ్ ను ఒప్పించాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# అవసరమైతే రాజీనామాకు సిద్ధం

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అందుకు నిరాకరించారు. దీంతో ఇరుపక్షాల మధ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో మహిళా వైద్యురాలిపై అఘాయిత్యం, హత్య ఉదంతంపై దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.ఇదిలావుంటే, వైద్యుల నిరసనల కారణంగా చికిత్స అందక 27 మంది మరణించారని మమతా బెనర్జీ తెలిపారు. వైద్యులను దేవుడిలా భావిస్తాం. రెండు గంటల పాటు ఎదురుచూసినా వైద్యులు రాలేదన్నారు. బుధవారం కూడా వేచి చూడాల్సి వచ్చింది. చాలా మంది సీనియర్ వైద్యులు బలవంతంగా విధులు నిర్వహిస్తున్నారని మమతా బెనర్జీ తెలిపారు. మూడు రోజుల పాటు ఉన్నతాధికారులతో ఎదురుచూశామని మమతా బెనర్జీ తెలిపారు. మాకు న్యాయం కావాలి. సామాన్యులకు న్యాయం జరగాలని కోరుకుంటున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడి మూడు రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అయినా సహనానికి హద్దు ఉంటుందన్నారు మమతా బెనర్జీ. డాక్టర్లు డ్యూటీలో చేరాలని పట్టుబట్టారు. బయటి నుంచి సూచనలు వస్తున్నాయి. మాట్లాడవద్దని ఆదేశాలు ఇస్తున్నారు. సమావేశాలు నిర్వహించవద్దు. రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానన్నారు. మరోవైపు వైద్యుల భద్రత, భద్రతపై సమగ్ర చర్చ కోసం ముఖ్యమంత్రి నాబాన్నలో ఎదురు చూస్తున్నారు కానీ, జూనియర్ డాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని తెలుస్తోంది.

# రాహుల్ వ్యాఖ్యలకు ఉగ్రవాదుల మద్దతా?

- బండి సంజయ్ సంచలనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. నగరంలోని రాంగోపాల్‌పేట్‌లోని పలు వ్యాపార సముదాయాల్లో తిరుగుతూ ఆయన స్థానికులతో సభ్యత్వ నమదు చేయించారు. దేశ వ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సాఫీగా సాగుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త నాటకానికి తెరలేపారని బండి సంజయ్ ఆరోపించారు. దేశద్రోహ, సంఘ విద్రోహ శక్తులైన ఉగ్రవాద సంస్థలు.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సమర్థించడం వెనుక ఉన్న ఆంతర్యమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇటాలియన్ కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లాలన్నారు బండి సంజయ్. ఆరు గ్యారంటీల నుంచి దృష్టి మరల్చేందుకే హైడ్రా పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని మండిపడ్డారు. పేద ప్రజల విషయాల్లో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని ధ్వజమెత్తారు అప్పట్లో అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ సర్కార్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ కొనుగోలు బిడ్‌లో తెలంగాణ డిస్కమ్‌లు పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. రూ.261 కోట్ల బకాయిలు చెల్లించాలని పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. ఈరోజు ఉదయం నుంచి తెలంగాణ డిస్కంలను విద్యుత్తు కొనుగోలుకు బిడ్లు వేయకుండా పవర్ ఎక్స్చేంజీలు నిలిపివేశాయి. విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా అడ్డుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ట్రాన్స్ కో-జెన్ కో సీఎండీ రోనాల్డ్ రాస్ వాదనల కోసం హైకోర్టుకు వెళ్లారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగింది.

### అసలు సంగతేంటంటే.?

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను తెచ్చుకునేందుకు గత ప్రభుత్వం పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌తో విద్యుత్ సరఫరా కోసం కారిడార్‌ను బుక్ చేసింది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుందని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుందని, కేవలం 1000మెగా వాట్ల కారిడార్ సరిపోతుండగా అవసరం లేకపోయినా మరో 1000 మెగావాట్ల అడ్వాన్స్ కారిడార్లను బుక్ చేసిందని చెబుతున్నారు. అయితే ఛత్తీస్‌గఢ్ కు కరెంటు వచ్చే అవకాశం లేకపోవడంతో ఈ కారిడార్‌ను ప్రభుత్వం సగంలోనే రద్దు చేసింది. అయితే ఈ లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాడినా వాడకున్నరూ. 261 కోట్లు పరిహారంగా చెల్లించాలని తెలంగాణ డిస్కమ్‌లకు పీజీసీఐఎల్ నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం వల్లే ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెబుతున్నారు. ఈ వివాదంపై తెలంగాణ డిస్కమ్‌లు ఇప్పటికే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఆశ్రయించాయి. ఈ వివాదం సీఈఆర్‌సీ పరిధిలో ఉండగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో వాదనలు వినిపించనుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కరెంటు కొనుగోలు చేయడంతో రాష్ట్రం భారీగా నష్టపోయిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2600 కోట్ల నష్టం వాటిల్లిందని జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఈ విషయమై విచారణ జరిపినప్పుడు అక్కడే ఉన్న విద్యుత్ జేసీ చైర్మన్ రఘు చెప్పిన విషయం తెలిసిందే. ఒప్పందం ప్రకారం ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సరఫరా చేయలేదని రఘు తెలిపారు. అనంతరం మరో 1000 మెగావాట్లకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నామని, తప్పు తెలిసి రద్దు చేసుకోవాలంటే కుదరలేదని పేర్కొన్నారు.

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి, వాటికి చేయూతను ఇస్తుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి చేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం పేర్కొన్నారు.భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్క్ లు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంబించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఈ విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలన్నారు చంద్రబాబు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. అంతేకాదు ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలన్నారు.ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో ఆహారశుద్ది రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్తత్తులకు ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సూచించారు.

# అప్పట్లో ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ పదవి ఎలా ఇచ్చారు

ఫిరాయింపు చట్టం కఠినంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిరాయింపు చట్టం కఠినంగా ఉంటే తమ ప్రభుత్వానికి ఢోకా లేదన్నారు. తమ సంఖ్యా బలం 65గా ఉందని చెప్పుకొచ్చారు. ఎవరూ పార్టీ మారకపోవటం తమకే మేలని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ ప్రభుత్వాన్ని మూడు నెలల్లో కూల్చేస్తామంటూ సవాళ్లు చేశారని అందుకే ఫిరాయింపులు మొదలయ్యాయని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఫిరాయింపుల చట్టం కఠినంగా ఉంటే ఆ పరిస్థితి రాదని అభిప్రాయపడ్డారు రేవంత్ రెడ్డి.కాగా పార్టీ ఫిరాయించిన నేతలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇంకా అధ్యాయనం చేయలేదని దానిపై ఇప్పుడే స్పందించలేనని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎవరి కోసం ప్రత్యేక రాజ్యంగం ఉండదని ఫిరాయింపులపై ఏ ఆదేశాలు వచ్చినా అది కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి మంచిదేనని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. పీఏసీ బాధ్యతలు ప్రతిపక్షానికే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీ చివరి రోజున బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను ప్రకటించారని మరి అప్పుడు బీఆర్ఎస్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణలో అగ్గి రాజేస్తోన్న పీఏసీ ఛైర్మన్ అంశంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీనే పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారని కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు ఎలా ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో కాంగ్రెస్ కంటే అత్యధికంగా బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి ఆరుగురు ఉంటే తమ పార్టీ నుంచి నలుగురే ఉన్నారని చెప్పుకొచ్చారు. తమ వాటా నుంచి ఎంఐఎం, బీజేపీ, సీపీఐ పార్టీలకు అవకాశం కల్పించామన్నారు. 2018లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ పీఏసీ ఛైర్మన్ పదవిని ఎంఐఎం పార్టీకి ఇచ్చారని వివరించారు. 2014లో బిజినెస్ అడ్వైజరీ కమిటీలో టీడీపీ నుంచి తమ పేరు, ఎర్రబెల్లి దయాకర్ రావు పేరు ప్రతిపాదిస్తే తనను రిజెక్ట్ చేశారని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి.మరోవైపు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్యలో రాజుకున్న వివాదంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వద్దా అంటూ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలన్నారు. బ్రతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడటంపై కేసీఆర్ కుటుంబం క్షమాపణలు చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హీటెక్కిన గ్రేటర్ పాలిటిక్స్

కట్టడి చేస్తున్నారు. ముందు జాగ్రత్తగా అరెస్టు చేసే వేరే ప్రాంతానికి తరలించే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేసారు. 11 గంటలకు తన ఇంటికి కౌశిక్ రెడ్డి రాకపోతే 12 గంటలకు తానే స్వయంగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానంటూ సవాల్ చేశారు గాంధీ. కేసీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని తనకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు. కానీ కౌశిక్ రెడ్డి లాంటి బ్రోకర్లతోనే అసలు సమస్య వస్తోందని మండిపడ్డారు. దీంతో అరికెపూడి ఇంటి వద్ద కూడా భారీగా పోలీసులు మోహరించారు. ఆయన్ని కూడా హౌస్ అరెస్టు చేశారు.మరోవైపు కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మహిళా నేతలు ఫైర్ అయ్యారు. ఆయన చేసిన చీరా గాజుల విమర్శలపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు బీఆర్ఎస్ పుట్టుకే ఫిరాయింపులతో మొదలైందని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి మాటలు పదే పదే మాట్లాడితే మాత్రం కౌశిక్ రెడ్డికి కచ్చితంగా చెప్పుతో బుద్ధి చెబుతామన్నారు. ఆయన మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. పదేళ్లు పార్టీ ఫిరాయింపులను కేసీఆర్ ప్రోత్సహించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. వీటిని ప్రోత్సహించిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఏం పంపాలని ప్రశ్నించారు.

# వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి కన్నుమూత

అంచెలంచెలుగా ఎదుగుతూ సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో సీతారాం ఏచూరికి చోటు లభించింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అలా 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉండగా 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా బెంగల్ నుంచి కొనసాగారు. ఆయన తన జీవిత కాలం మొత్తం వామపక్ష భావజాలంతోనే జీవించారు.

# కౌశిక్‌ను చంపే కుట్ర జరుగుతోంది

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి గాంధీ అనుచరులు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటని అన్నారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందని అన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందని అన్నారు. కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచిన పోలీసులు.. అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారంటే పక్కా ముందస్తుగా ప్లాన్ చేసే ఈ దాడి చేశారని కేటీఆర్ అన్నారు. పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూస్తుంటే జాలేస్తోందని అన్నారు."ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం.. మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.

# జాతీయ విపత్తుగా ప్రకటించండి

పంట నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం జరిగిందనే విషయాన్ని కేంద్ర బృందాలకు ముఖ్యమంత్రి వివరించారు.

### - ప్రకాశం బ్యారేజీ సందర్శన

మరోవైపు, ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం సందర్శించింది. వరద సమయంలో, ప్రస్తుతం నీటి ప్రవాహానికి సంబంధించిన వివరాలను జల వనరుల శాఖ అధికారులు వారికి వివరించారు. ఈ నెల 1న రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని చెప్పారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో పరిస్థితి, ముంపునకు సంబంధించిన వివరాలను కేంద్ర బృందం దృష్టికి వారు తీసుకెళ్లారు.

### మంగళగిరిలో బృందం పర్యటన

అటు, గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం వరద నష్టాలను అంచనా వేసింది. మంగళగిరిలో భారీ వర్షానికి నీట మునిగిన చేనేత మగ్గాలను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం ఆశిస్తున్నారనే దానిపై బాధితులను అడిగి తెలుసుకుని వారి నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం తాడేపల్లిలోని మహానాడు ప్రాంతాన్ని కేంద్ర బృందంతో పాటు కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. కృష్ణా నది వరద ప్రవాహానికి మహానాడులోని దాదాపు 800 ఇళ్లు నీట మునిగాయని జిల్లా అధికారులు కేంద్ర బృందానికి తెలిపారు. అటు, వరద తర్వాత తమ ప్రాంతంలో బురద, దుర్గంధం పేరుకుని దోమలు వ్యాపిస్తున్నాయని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిస్థితిని చక్కదిద్దుతామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

### ముమ్మరంగా బోట్ల వెలికితీత పనులు

అటు, ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన బోట్లను తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. తొలుత బోట్లను క్రేన్ ద్వారా లిఫ్ట్ చేయాలని ప్రయత్నించగా అది సాధ్యం కాలేదు. ఇక చేసేది లేక బోట్లను ముక్కలు చేయాలని భావించి పదు మంది నిపుణులతో కూడిన బృందం బోట్లను కట్ చేసి తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, ఈ ప్రక్రియ కష్టతరంగా మారింది. పడవల తొలగింపు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పడవ దృఢంగా ఉండడంతో కోత ఆలస్యమవుతోందని చెప్పారు. పడవలను పూర్తిగా ముక్కలుగా కోసి వాటిని తరలించే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కాగా, బోట్లను తొలగించేందుకు ప్రభుత్వం భారీగానే ఖర్చు పెడుతున్నట్లు తెలుస్తోంది.

# ఆస్తి కోసం కన్నతండ్రినే చంపేసిన కసాయి కొడుకు

**నెల్లూరు :** ఏపీలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ కసాయి కొడుకు కన్న తండ్రినే దారుణంగా హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా సైదాపురం మండలం మొలకలపూండ్లలో పాలెపు వెంకటేశ్వర్లు, అతని కుమారుడు శివాజీకి గత కొంతకాలంగా ఆస్తి వివాదాలు ఉన్నాయి. తాను చెప్పినట్లు ఆస్తిని పంచాలని తండ్రికి శివాజీ చెప్పగా.. అందుకు ఆయన నిరాకరించాడు. ఈ క్రమంలోనే గురువారం మరోసారి ఆస్తికి సంబంధించి తండ్రితో శివాజీ గొడవకు దిగాడు. ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి సహనం కోల్పోయిన శివాజీ తండ్రి వెంకటేశ్వర్లుపై బండరాయితో దాడి చేశాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళన నెలకొంది.అటు, ఏలూరు జిల్లాకుచెందిన ఇద్దరు అన్నదమ్ములు వారణాశిలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు, మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురానికి చెందిన అన్నదమ్ములు లక్ష్మీనారాయణ (34), వినోద్ (32) ఏప్రిల్ నెలలో ఇంటి నుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న బంధువులు కొద్ది రోజులు తెలిసిన వారు, సన్నిహితుల ఇళ్లల్లో వెతికారు. ఫలితం లేకపోవడంతో మే నెలలో చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేసే అన్నదమ్ములు కనిపించకుండా పోవడంతో అనుమానాలు వ్యక్తం కాగా.. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేశారు. అయితే, వారణాశిలోని ఆంధ్ర ఆశ్రమంలో గదిని అద్దెకు తీసుకున్న సోదరులు ఇద్దరూ ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఇంటి నుంచి వెళ్లిపోయిన సమయంలో ఆర్థిక లావాదేవీల విషయంలో కొందరు బెదిరిస్తున్నారని.. దీంతో తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఇద్దరు సోదరులు సెల్ఫీ వీడియో తీశారు. సెల్ ఫోన్‌లో మొబైల్ నెంబర్ల ఆధారంగా వారణాశి పోలీసులు నారాయణపురంలో బంధువులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆ మృతదేహాల కోసం బంధువులు వారణాశి వెళ్లారు.

# రామచంద్ర పిళ్లైకి బెయిల్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో సుదీర్ఘంగా జైల్లో ఉన్న వారికి బెయిల్స్ లభిస్తున్నాయి. ఇటీవల మనీష్ సిసోడియాతో పాటు కల్వకుంట్ల కవితకు బెయిల్ లభించింది. తాజాగా రామచంద్రన్ పిళ్లైకి కూడా ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. రామచంద్రన్ పిళ్లై గత ఏడాది మార్చి నుంచి ఢిల్లీ జైల్లో ఉన్నారు. ఆయనను కవిత బినామీగా సీబీఐ చెబుతోంది. ఓ సారి అప్రూవర్ గా మారి స్టేట్ మెంట్ ఇచ్చారు. తర్వాత ఉపసంహరించుకుంటానని కోర్టులో పిటిషన్ వేశారు. ఈ గందరగోళం మధ్య ఆయన జైల్లోనే ఉండిపోయారు. తాజాగా ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్ ను ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపి బెయిల్ మంజూరు చేసింది. సౌత్ లాబీలో రామచంద్రన్ పిళ్లై కిలక వ్యక్తి అని సీబీఐ, ఈడీ అభఇయోగాలు నమోదు చేసింది. పిళ్లై ఇండోస్పిరిట్ లిక్కర్ కంపెనీ ఎండీ సమీర్ మహేంద్రు నుంచి లంచాలు స్వీకరించారని.... ఆ లంచాలను ఈ కేసులో ఇతర నిందితులకు అందించాడని చార్జిషీటులో సీబీఐ పేర్కొన్నది. విచారణ సమయంలో పిళ్లై తప్పుడు వాంగ్మూలం ఇచ్చాడని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. సాక్ష్యాలను నాశనం చేయడంలో అతడి పాత్ర కూడా ఉందని ఈడీ కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇదే కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌కు కూడా రెండు రోజుల కిందటే బెయిల్ లభించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో దాదాపుగా అందరికీ బెయిల్ వచ్చింది. కేజ్రీవాల్ మాత్రమే జైల్లో ఉన్నారు. ఆయన దాకలు చేసుకున్న పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. త్వరలో ఈ పిటిషన్ పై తీర్పు రాను?ంది. అయితే ఇది కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ కాదు.తన అరెస్టు అక్రమం అని ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్. మరో వైపు బెయిల్ పిటిషన్లపై కూడా విచారణ జరుగుతున్నాయి.

అందరికీ బెయిల్ వస్తున్నందున.. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో చార్జిషీట్లు దాఖలు చేసి.. దర్యాప్తు పూర్తయిందని సీబీఐ, ఈడీ కోర్టులకు తెలిపినందున మిగిలిన వారికి కూడా బెయిల్స్ వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇతర నిందితులకు బెయిల్ ఇస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు కూడా బెయిల్ వచ్చే అవకాశాలను సూచిస్తున్నాయని అంటున్నారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అయినప్పటికీ ఆయన పదవికి రాజీనామా చేయలేదు. మంత్రులే పాలనను నిర్వహిస్తున్నారు.కేజ్రీవాల్ సీఎం హోదాలోనే జైల్లో ఉంటున్నారు.ఆయనతో రాజీనామా చేయించాలని కొందరు కోర్టుల్లో పిటిషన్లు వేశారు. కానీ కోర్టులు ఆయా పిటిషన్లు కొట్టి వేశాయి. జైలు నుంచే విధులు నిర్వహిస్తున్న సీఎంగా కేజ్రీవాల్ రికార్డు సృష్టించారు. ఇప్పటికే ఈడీ కేసులో బెయిల్ వచ్చింది..కానీ సీబీఐ కేసులో మాత్రం రాలేదు.

# కారుపై పడిన కంటైనర్, నలుగురు మృతి

**తిరుపతి :** తిరుపతి జిల్లాలో గురువారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిలో ఓ కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. కలకడ నుంచి చెన్నైకి టమాటా లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి కారు, బైక్‌ను ఢీకొట్టింది. కంటైనర్ కారుపై పడిపోగా నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. కారులోని యువకుడు కంటైనర్ కింద చిక్కుకోగా.. తనను కాపాడాలంటూ వేడుకున్న దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టించాయి.

# మద్యం మత్తులో ఆటో డ్రైవర్ హల్చల్

**రాపూరు** నెల్లూరు జిల్లా రాపూరు లో మద్యం మత్తులో మౌలా అనే ఆటో డ్రైవర్ బుధవారం రాత్రి హల్ చల్ చేశాడు,దింతో పలు దుకాణాలు,తోపుడు బండ్లు దెబ్బతిన్నాయి..రాత్రి సమయంలో జనాలు రోడ్లు మీదా లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది, మౌలా టాటాఏస్ ఫ్యాసింజర్ ఆటో లో ఫుటుగా మద్యం సేవించి ఆటో నడిపి బీభత్సం సృష్టించాడు. పూల దుకాణాలు, పళ్ళు అంగళు ,, తోపుడు బండ్లును ఢీ కొనడంతో బండ్లు మీద వున్న పళ్ళు,ఇతర సరుకు రోడ్డు మీద పడిపోవడంతో చిరు వ్యాపారులకు నష్టం కలిగింది,అలాగే పార్క్ చేసిఉన్న పలు బైకులు ను ఢీ కొనడం తో బైక్ లు దెబ్బతిన్నాయి. స్థానికులు మద్యం మత్తులో వున్న ఆటో డ్రైవర్ మౌలా ను పట్టుకుని పోలీసులకు అప్పచెప్పారు.

# డబ్బులు ఇస్తే అక్రమ షెడ్ల నిర్మాణాలకు సై

- నాగారం మున్సిపల్ కమిషనర్ అవినీతి అక్రమాలకు హద్దులేదా.?
- నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు ఇస్తే నిబంధనలు గాలికేనా.?
- కూల్చివేసిన షెడ్ల నిర్మాణం వెనుక ఎంత భారీగా మింగారో.?
- చైర్మన్ చంద్రారెడ్డి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా.?






**నాగారం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం అంటూ హైదరాబాద్ చేస్తుంటే నాగారం మున్సిపల్ పరిధిలో మాత్రం అవినీతి అక్రమాలు హల్చల్ చేస్తున్నాయి అది కూడా సాక్షాత్ కమిషనర్ కనుసైగల్లో విచిత్రమే కదా. నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ షెడ్లకు కొదవ లేకుండా పోయింది ఒకపక్క కమిషనర్ అవినీతికి మున్సిపల్ చైర్మన్ సహకారం తోడు కావడంతో ఇంకేముంది అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు అన్ని అక్రమాలే అన్నట్లుగా సాగుతోంది పాలన. రాంపల్లి పరిధిలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో పత్రికలో కథనాలు వస్తే తూతూ మంత్రంగా కూల్చివేతలు చేశారు టౌన్ ప్లానింగ్ అధికారులు. అయితే ప్రస్తుతం ఉన్న కమిషనర్ అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి కూల్చివేసిన అక్రమ షెడ్లపై అందిన కాడికి దండుకొని తిరిగి నిర్మాణం చేయించడానికి పూర్తిగా సహకరించారని స్థానికులు మండిపడుతున్నారు. కమిషనర్ గా రాజేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమాలు జోరుగా సాగుతున్నాయని దానికి కౌన్సిల్ సభ్యులు తోడు కావడంతో ఇక అక్రమాలకు అవినీతికి హద్దు అదుపు లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి. నాగారం మున్సిపల్ కార్యాలయం ముందు అక్రమ సెల్లార్తో అక్రమ అంతస్తుల భారీ నిర్మాణం జరిగిన మొక్కుబడిగా కూల్చి తిరిగి నిర్మాణానికి లంచాలు తీసుకొని మౌనం వహించారాన్న విమర్శలు ఉన్నాయి.



నాగారం మున్సిపల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ ఏకమై అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణాలు చేయించడమే డ్యూటీగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి నాగారం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

- నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాల వైపు చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోరు
- టీఎస్ బి పాస్ చట్టం ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు వరంగా మారిందా.?







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన టిఎస్ బిపాస్ చట్టం అవినీతి అధికారులకు కల్పతరుగుగా మారింది. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలు అన్నీ ఇన్ని కావు ఈ చట్టం వచ్చిన తరువాత అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది పూర్తిస్థాయిలో అక్రమ నిర్మాణాలు జరగడంతో రోడ్లు చిన్నగా మారిపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడం, ఉపయోగించే నీరు సరిపోకపోవడం, తాగునీరు సరిపోకపోవడం, చెట్లు మొక్కలు పెంచకపోవడంతో గ్రేటర్ హైదరాబాద్ నగరంగా పొల్యూషన్ తీవ్రంగా పెరిగిపోయి రోగాల బారిన పడుతున్నారు ప్రజలు. ఉప్పల్ సర్కిల్లో అనుమతుల విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నోటీసులు ఇచ్చి వారికి కావలసిన నైవేద్యం తీసుకొని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై దినపత్రికల్లో కథనాలు ప్రచురించిన స్థానికులు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో వారి కనుసైగల్లో నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ట్విట్టర్లో ఫిర్యాదు చేసిన, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వం జారీ చేస్తున్న జీవోలను పట్టించుకోకుండా ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని, అక్రమ నిర్మాణాలకు అండగా రాజకీయ నాయకుల అండదండలు భారీగా ఉండడంతో వారి డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.

ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ ఏసిపి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ కు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపిన అటువైపు కూడా కన్నెత్తి చూడరని ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న జోనల్ కమిషనర్ మౌనం వహించడం ఎంతవరకు సమంజసమో ఆయనకే తెలియాలి. అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఎందుకు చర్యలు తీసుకుంటూ లేరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి స్పందించి ఉప్పల్ సర్కిల్ పరిధిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సెక్షన్ ఆఫీసర్, ఏసీపీ లపై చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రజాప్రశ్న

ఉప్పల్ సర్కిల్లో అధికారుల అవినీతి లీలలు

## నకిలీ వైద్యుడిని అరెస్టు చేసిన ఎస్ఓటీ మల్కాజ్గిరి పోలీసులు

**నాగారం (ప్రశ్న న్యూస్)** ఎంబిబిఎస్ వైద్యుడిగా ప్రచారం చేసుకుంటున్నా నకిలీ వైద్యుడిని మల్కాజిగిరి ఎస్ ఓ టి పోలీసులు అరెస్ట్ చేశారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని దమ్మాయిగూడకు వెళ్ళే దారిలో డీ ఫార్మ చేసిన బండ సాయి వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఏకంగా ఎంబీబీఎస్ వైద్యుడి అవతారమెత్తి వైరమ్ లతాశ్రీ మల్టీ స్పెషాలిటీ పేరుతో ఆసుపత్రిని ప్రారంభించి తనకు వచ్చీరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఎస్ఓటీ మల్కాజ్గిరి పోలీసులు డీఎంహెచ్ఓ ఇతర జిల్లా వైద్య అధికారులతో కలిసి నకిలీ వైద్యుడు సాయి వర్ధన్ రెడ్డి ఆటకట్టించారు. నకిలీ వైద్యుడు సాయి వర్దన్ రెడ్డిని అరెస్టు చేసి ఒక కారు, 8500 నగదు, స్టెతస్కోప్, రోగులకు సంబంధించిన ఫైల్స్ స్వాదీనం చేసుకుని నకిలీ వైద్యుడిని కీసర పోలీసు స్టేషన్ కు అప్పగించారు.



## సిఎం చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ



అమరావతి (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు సతీసమేతంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీ రాజధాని అమరావతి వెళ్ళారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఉత్తమ్ కుమార్ దంపతులకు చంద్రబాబు హార్దికస్వాగతం పలికారు. అనంతరం, పలు అంశాలపై వారు ముచ్చటించుకున్నారు. ఈ భేటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. తన భార్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి చంద్రబాబుతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇది మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం పట్ల, నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం పట్ల చంద్రబాబును అభినందించానని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## సీతారాం ఏచూరి నాకు ప్రియమిత్రుడు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పందించారు. సీతారాం ఏచూరి కమ్యూనిస్టు భావజాలానికి ప్రతినిధి అయినప్పటికీ, తమ మధ్య చక్కని స్నేహం వెల్లివిరిసిందని తెలిపారు. సీతారాం ఏచూరి తనకు ప్రియమిత్రుడు అని వెల్లడించారు. ఇద్దరం ఎప్పుడు కలిసినా జాతీయ సమస్యల గురించే మాట్లాడుకునేవాళ్లమని వెంకయ్యనాయుడు వివరించారు. వక్తగా ఎంతో ప్రభావశీలి అని, స్పష్టత ఉన్న పార్లమెంటేరియన్ అని కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి, ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నానని, కానీ అంతలోనే మరణ వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని వెంకయ్యనాయుడు విచారం వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి ఇక లేరన్న వార్త దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు. ?

## బెంగళూరు రేవ్ పార్టీపై పోలీసుల చార్జ్‌షీట్

- నిందితుల్లో నటి హేమ



బెంగళూర్ (ప్రశ్న న్యూస్) డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటి హేమ పేరు మరోమారు వెలుగులోకి వచ్చింది. ఇటీవల సంచలనం సృష్టించిన బెంగళూరు రేవ్ పార్టీ ఘటనలో ఆమె డ్రగ్స్ తీసుకున్నట్టు పోలీసులు నిర్ధారించారు. ఆమెతోపాటు పార్టీలో పాల్గొన్న మరో 79 మంది డ్రగ్స్ తీసుకున్నట్టు బెంగళూరు పోలీసులు కోర్టుకు తెలిపారు. ఈ మేరకు నిన్న 1,086 పేజీల చార్జ్‌షీట్‌ను కోర్టుకు సమర్పించారు. ఈ అభియోగ పత్రంలో ప్రతి నిందితుడి పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. విజయవాడకు చెందిన వ్యాపారి ఎల్. వాసు యాజమాన్యంలోని 'విక్టరీ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ' మూడు నెలల క్రితం బెంగళూరు శివారులోని హెబ్బగోడి జీఎం ఫాంహౌస్‌లో కంపెనీ తొలి వార్షికోత్సవాన్ని నిర్వహించింది. అయితే, ఈ వేడుకను కాస్తా అది రేవ్ పార్టీగా మార్చేసిందని పోలీసులు తమ చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. పార్టీకి హాజరైన వారిలో 88 మందిని నిందితులుగా పేర్కొన్నారు. ఇదే కేసులో గతంలో అరెస్ట్ అయిన హేమకు కోర్టు 14 రోజుల జుడీషియల్ కస్టడీ కూడా విధించింది. ఆ తర్వాత కొన్ని షరతులతో ఆమెకు కోర్టు బెయిలు మంజూరు చేసింది. దీంతో జూన్ 14న బెంగళూరు జైలు నుంచి విడుదలయ్యారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588